Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 237 విశాఖపట్నం, 05 జూలై 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ప్రధాని మోదీతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ



దిల్లీ: దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. ఈనెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ రాష్ట్ర అవసరాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా, రాష్ట్ర పునర్నిర్మాణానికి అవసరమైన (మిగతా 2లో)

## స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం పొందిన వ్యక్తి అల్లూరి : స్పీకర్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం పొందిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ కె.వి మురళీకృష్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి లతో కలిసి, నర్సీపట్నం నియోజవర్గం, గొలుగొండ మండలం, కృష్ణదేవి పేట వద్ద అల్లూరి సీతా రామరాజు పార్కులో ఏర్పాటు చేసిన మన్యం వీరుడు అల్లూరి జయంతి ఉత్సవాలలో పాల్గొని అల్లూరి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒక మహోజ్వల శక్తి, (మిగతా 2లో)

## మన్యం ప్రజల హక్కుల కోసం పోరాడుతూ బ్రిటిష్ వారిని సైతం గడగడలాడించిన అల్లూరి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం బిజెపి జాతీయ నాయకులు జీవీఎల్ నరసింహారావు విశాఖ బీచ్ రోడ్‌లో గల అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద అల్లూరి జయంతి సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ మన్యం ప్రజల హక్కుల కోసం పోరాడుతూ బ్రిటిష్ వారిని సైతం గడగడలాడించిన అల్లూరి కోవకు చెందిన స్వాతంత్ర సమరయోధులు బహు తక్కువ అనీ, ఆయన మరణించి 100 సంవత్సరాలు అయినప్పటికీ కూడా ఆయన పేరును ఇప్పటికీ తలచుకోవడం ఆయన (మిగతా 2లో)

## హైదరాబాద్-అమరావతి హైవేపై కేంద్రమంత్రి గడ్కరీతో చర్చించిన సీఎం చంద్రబాబు



దిల్లీ: దిల్లీలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో సమావేశం తర్వాత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు హైవేల నిర్మాణంపై చర్చించారు. అనంతపురం- అమరావతి, హైదరాబాద్-అమరావతి హైవేల నిర్మాణం త్వరితగతిన సాకారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరినట్టు సమాచారం. కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు పలువురు రాష్ట్ర ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలన సామాజిక బాధ్యతగా తీసుకోవాలి



**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు యుద్ధప్రాతి పదికన చర్యలు తీసుకుంటున్నామని (మిగతా 2లో)

## గిరి ప్రదర్శన రోడ్లను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సింహాచలం దేవస్థానం ఆధ్వర్యం లో ఈ నెల 20వ తేదీన జరగబోయే గిరి ప్రదర్శనకు అన్ని రోడ్లు మరామత్తులుతో పాటు పరిసరాల పరిశుభ్రత చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 8వ జోన్ పరిధిలోని సింహాచలం తొలి పావంచా నుండి హనుమంతవాక, బీచ్ రోడ్డు, సీతమ్మధార, కైలాసపురం, మాధవధార, గోపాలపట్నం తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన జరగబోయే సింహాచలం గిరిప్రదర్శనకు లక్షలాది మంది భక్తులు కాలి నడక గిరి ప్రదర్శనలో పాల్గొంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా రోడ్లు మరమ్మతులు చేపట్టడంతో పాటు అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, తొలి పావంచా వద్ద జరుగుచున్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

ఈ పర్యటంలో 8వ జోన్ జోనల్ కమిషనర్ హేమావతి, పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్ కుమార్, రామమోహనరావు, కార్యనిర్వాక ఇంజనీర్లు రత్నాకర్ రెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ టెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) జులై 2024కు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. నిన్నటి నుంచి ఫీజు చెల్లింపులు ప్రారంభంకాగా నేటి నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరణ మొదలైంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు జులై 4 నుంచి జులై 17, 2024వ తేదీ వరకు టెట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే టెట్ పరీక్షకు, డీఎస్సీకి సన్నద్ధం కావడానికి మరింత సమయం ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జులై 3న ప్రకటించింది. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఆ ప్రకారంగానే త్వరలోనే టెట్, డీఎస్సీ పరీక్షల తేదీలను ప్రకటించనుంది. ఈ ప్రక్రియ మొత్తం 6 నెలల్లోనే పూర్తి చేసేలా కార్యచరణ రూపొందిస్తున్నారు. కొత్తగా




బీఈడీ, డీఎడ్ పూర్తి చేసుకున్న వారికి కూడా మెగా డీఎస్సీలో అవకాశం కల్పించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇప్పటికే మంత్రి లోకేష్ వెల్లడించారు.

టెట్, మెగా డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు మరింత సమయం కావాలని పలువురు విద్యార్థి, యువజన సంఘాల నేతలు, ఎమ్మెల్సీలు లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రిపరేషన్‌కు సమయం ఇస్తే బాగుంటుందని కోరడంతో ఆయన విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించి ఈ నిర్ణయం తీసుకున్నారు. టెట్‌కు 90 రోజులు, మెగా డీఎస్సీకి 90 రోజుల సమయం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మొత్తంగా ఈ ఏడాది డిసెంబర్‌లోగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేసి, వచ్చే ఏడాది జనవరి నాటికి ఉద్యోగాలు ఇచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు.

దరఖాస్తు రుసుములు చెల్లింపులు జులై 3 నుంచి 16వ తేదీ వరకు స్వీకరించనున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల సమర్పణ జులై 04 నుంచి 17వ తేదీ వరకు కొనసాగుతుంది. ఆన్‌లైన్ మాక్ టెస్ట్‌లు జులై 16 నుంచి నిర్వహిస్తారు. త్వరలో కొత్తగా టెట్ పరీక్షల తేదీలు వెల్లడికానున్నాయి. టెట్ పరీక్ష రోజుకు రెండు సెషన్ల చొప్పున జరుగుతుంది. సెషన్-1 పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, సెషన్ 2 పరీక్ష మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 వరకు జరుగుతుంది.

## శంకర్ ఫౌండేషన్‌కు ఎల్ఐసీ ఆఫ్ ఇండియా ఆధునిక రెటీనా పరికరాలు బహుకరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎల్ఐసీ ఆఫ్ ఇండియా వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) చొరవ కింద విశాఖపట్నం, వేపగుంటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ఆధునిక రెటీనా పరికరాలను అందించింది. ఎల్ఐసీ ఆఫ్ ఇండియా, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ జోనల్ మేనేజర్ ఎల్‌కె శ్యాంసుందర్ పరికరాలను గురువారం ఆసుపత్రి ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమములో, పునీత్ కుమార్, జెడ్ఎం, ఎల్ఐసీ, సౌత్ సెంట్రల్ జోన్, కె.రాధాకృష్ణన్, జిఎం, శంకర్ ఫౌండేషన్ మరియు ఇతర ఎల్ఐసీ మరియు శంకర్ ఫౌండేషన్ అధికారుల సమక్షంలో ప్రారంభించారు.

ఆసుపత్రిలో వైద్య రెటీనా సేవలను విస్తరించేందుకు దాదాపు రూ. 46 లక్షల వ్యయంతో ఓక్యులర్ కోహెరెన్స్ టోమోగ్రఫీ (ఓసిటి) మరియు ఫండస్ కెమెరా అనే కొత్త పరికరాలను ఎల్ఐసీ స్పాన్సర్ చేసింది. కొత్త పరికరాలు ఖచ్చితమైన రోగ నిర్ధారణ మరియు నిర్వహణతో రెటీనాలో ఏదైనా అసాధారణను గుర్తించడానికి వైద్యులను చాల ఉపయోగపడుతుంది. రెటీనా స్పెషలిస్ట్ డయాబెటిక్ మాక్యులర్ ఎడెమా, కొరోయిడల్ నియోవాస్కులర్ మెంబ్రేన్ మొదలైన వివిధ రెటీనా రుగ్మతలను కంటి వైద్యులు ఖచ్చితముగా నిర్ధారిస్తారు.

ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ శంకర్ ఫౌండేషన్ ఈ ప్రాంత ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడుతూ, అంధత్వాన్ని నివారించడంలో కీలకపాత్ర పోషిస్తున్న శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రితో అనుబంధం పెంచుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పునీత్ కుమార్, జోనల్ మేనేజర్ ఎల్ఐసీ సౌత్ జోన్ మాట్లాడుతూ అంధత్వానివారానికి శంకర్ ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న సేవలను ప్రశంసించారు.

ఆత్మకూరు కృష్ణ కుమార్, ట్రస్టీ, శంకర్ ఫౌండేషన్ అతిథులను ఆహ్వానిస్తూ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలను వివరించారు.

కె.రాధాకృష్ణన్, జిఎం, రమేష్ కుమార్ డిజిఎం శంకర్ ఫౌండేషన్, ఆసుపత్రికి పరికరాలను స్పాన్సర్ చేసినందుకు ఎల్ఐసికి కృతజ్ఞతలు తెలిపారు మరియు ఆరోగ్య సంరక్షణ సేవలను మరియు రోగుల సంరక్షణను మెరుగుపరచడంలో ఈ పరికరాలు దోహదపడతాయని అన్నారు. ఆసుపత్రి స్థాపించిన నాటినుండి నేటివరకు శంకర్ ఫౌండేషన్ 4 ,48 ,869 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి , 26 ,14 ,402 మంది అవుట్ పేషెంట్స్ కు కంటి వైద్య సేవలు అందించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ అధికారులు ఉతుప్ జోసెఫ్ , రీజినల్ మేనేజర్, శారద ప్రతాప్ దాస్ , సీనియర్ డివిషనల్ మేనేజర్ ,పి రాజశేఖర్ , మార్కెటింగ్ మేనేజర్ , రవికిరణ్, మేనేజర్, వెంకట కుమార్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, (మిగతా 2లో)

## ఝార్ఖండ్ సీఎంగా. ప్రమాణస్వీకారం చేసిన హేమంత్ సోరెన్

రాంచీ: జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. గురువారం సాయంత్రం ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు. భూకుంభకోణం కేసులో అరెస్టయి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన హేమంత్.. 5 నెలల తర్వాత మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు.



భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అధికారులు హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారు. ఈ పరిణామానికి కొద్దిసేపటి ముందే ఆయన సీఎం పదవికి రాజీనామా చేశారు. దీంతో ఫిబ్రవరి 2న చంపయీ సోరెన్ రాష్ట్ర 12వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. హేమంత్‌కు హైకోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేయడంతో అయిదు నెలల తర్వాత జూన్ 28న బిర్సా ముండా జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. ఈ తరుణంలో బుధవారం చంపయీ సోరెన్ తన సీఎం పదవికి రాజీనామా చేశారు.

జేఎంఎం సారథ్యంలోని కూటమి ఎమ్మెల్యేలంతా సమావేశమై హేమంత్ సోరెన్‌ను తమ సభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. అనంతరం గవర్నర్‌ను కలిసిన హేమంత్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి గవర్నర్ అంగీకరించడంతో రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా గురువారం ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. కాగా.. కొత్త కేబినెట్‌లో సీఎం సతీమణి కల్పనా సోరెన్‌కు చోటు దక్కే అవకాశాలున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# దోపిడీ చేసి రూ. 80 లక్షల చోరీ

నెల్లూరు: తాను పనిచేస్తున్న కంపెనీ సొమ్ముపైనే కన్నేశాడు.. స్నేహితులతో కలిసి కాజేసేందుకు పథకం వేశాడు.. రూ. 80 లక్షల నగదు సంచులతో సహచర ఉద్యోగితో కలిసి బస్సులో బయలుదేరాడు. అనుకున్నట్టుగానే.. ముందుగా నియమించుకున్న వ్యక్తులు కారులో వెంబడించారు. మధ్యలో బస్సు హొటల్ దగ్గర ఆగడం.. ఏమీ ఎరగనట్టు బస్సు దిగడం.. ఆ వెంటనే పథకాన్ని పూర్తిగా అమలు చేసి.. మిగిలిన ఉద్యోగి దగ్గరున్న నగదు సంచులను దోచుకెళ్లడం జరిగిపోయాయి.. తర్వాత ఏమీ ఎరగనట్టు సహచురుడితో కలిసి ఫిర్యాదు చేసినా.. పోలీసులు రంగంలోకి దిగడంతో.. డామిట్ కథ అడ్డం తిరిగింది. విషయం బయటపడింది. సంబంధిత వివరాలను ఏఎస్పీ సౌజన్య బుధవారం విలేకరులకు వివరించారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...

చింతకుంట చెన్నకేశవరెడ్డి స్టోర్ అసిస్టెంట్‌గా, చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం చలమంగళం గ్రామానికి చెందిన హరినాథ్‌రెడ్డి అకౌంట్ అసిస్టెంట్‌గా చెన్నైలోని ఓ నిర్మాణ సంస్థలో పనిచేస్తున్నారు. వీరు విజయవాడ నుంచి కంపెనీ తాలూకు రూ. 80 లక్షల నగదు తీసుకుని ట్రావెల్స్ బస్సులో చెన్నైకు బయలుదేరారు.

కావలి రుద్రకోట సమీపంలో దాబా వద్ద వ్యక్తిగత అవసరాల నిమిత్తం బస్సు ఆగగా.. చెన్నకేశవరెడ్డి కిందకు దిగారు. హరినాథ్‌రెడ్డి బస్సులోనే ఉన్నారు. వెనుకే కారులో వచ్చిన ఇద్దరు.. బస్సు ఎక్కి, హరినాథ్‌రెడ్డికి మత్తు మందు ఇచ్చి నగదు సంచులను ఎత్తుకువెళ్లారు. ఇదే విషయాన్ని చెన్నకేశవరెడ్డికి చెప్పగా.. ఇద్దరూ అదే రోజు రాత్రి కావలి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కావలి డీఎస్పీ ఎం.వి.వెంకటరమణ, సీసీఎస్ డీఎస్పీ పి.రామకృష్ణాచారి నేతృత్వంలో కావలి గ్రామీణ, ఒకటో పట్టణ ఇన్‌స్పెక్టర్లు కె.శ్రీనివాసరావు, రాజేష్ సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలంలో సీసీ కెమెరాలు పరిశీలించగా.. నగదు సంచులతో ఇద్దరు బస్సు దిగి కారులో వెళ్లినట్లు గుర్తించారు. వారు విజయవాడ నుంచి బస్సును వెంబడిస్తున్నట్లు తెలుసుకున్నారు. ఫిర్యాదు చేసిన ఇద్దరు ఉద్యోగులను వేర్వేరుగా విచారించగా.. హరినాథరెడ్డి స్నేహితులతో కలిసి నగదు దోపిడీ చేసినట్లు వెల్లడైంది.

అవసరాల కోసం...: అవసరాల కోసం కంపెనీ నగదు కాజేయాలని హరినాథ్‌రెడ్డి నిర్ణయించుకున్నాడు. అదే విషయాన్ని.. స్నేహితులైన అన్నమయ్య జిల్లా పెద్ద తిప్పసముద్రం మండలం గుడ్డంపల్లి గ్రామానికి చెందిన వినోద్‌కుమార్, రమేశ్‌కు చెప్పి పథక రచన చేశారు. అందుకు కర్ణాటక రాష్ట్రం హావేరి జిల్లాకు చెందిన యాసిన్‌బాషా, దివాసన బనవార్‌ను నియమించుకున్నారు. వీరు కారులో బస్సును వెంబడించి.. నగదు దోచుకెళ్లేలా పథకమేశారు. ఈ నెల ఒకటో తేదీ కంపెనీ స్టోర్ అసిస్టెంట్‌తో కలిసి.. విజయవాడ నుంచి రూ. 80 లక్షల నగదు ట్రావెల్స్ బస్సులో చెన్నైకు తీసుకువెళుతుండగా.. అమలు చేశారు. వినోద్‌కుమార్, రమేశ్ బస్సులో ఎక్కగా.. మరో ఇద్దరు కారులో వెంబడించారు. కావలి సమీపంలో దాబా వద్ద నిందితులు నగదు సంచులు తీసుకుని కారులో పరారయ్యారు. బుధవారం మదనపల్లి, బెంగళూరు సమీపంలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.77.50 లక్షల నగదు, కారు స్వాధీనం చేసుకున్నారు. కావలి గ్రామీణ, ఒకటో పట్టణ ఇన్‌స్పెక్టర్లు, దుత్తలూరు ఎస్సై ఉమాశంకర్, సిబ్బందిని ఏఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.

# రూ.10 వేల కోట్ల పైనే జగనన్న మోసం..

**అమరావతి:** పంటల బీమా కంపెనీల ప్రీమియం బకాయి రూ. 1,252 కోట్లు.. అది కట్టకపోతే పరిహారం అందదు. సూక్ష్మ సేద్య పరికరాలు అమ్మిన కంపెనీలకు బకాయి రూ. 1,170 కోట్లు.. చెల్లించకపోతే రైతుకు పరికరాలందవు. రబీలో ధాన్యం రైతులకు బకాయి రూ. 1,690 కోట్లు.. ఇవ్వకపోతే ఖరీఫ్ పెట్టుబడికి ఇబ్బందే. వ్యవసాయ, ఉద్యాన రైతులకు బకాయి రూ. 1,865 కోట్లు.. లేదంటే పథకాల అమలు కష్టమే! జగన్ ప్రభుత్వ ఘనకార్యం ఇది. వ్యవసాయ, అనుబంధ శాఖలతోపాటు పౌరసరఫరాలశాఖ పరిధిలోనే సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టారు. చివరకు రైతులకు ధాన్యం డబ్బులు కూడా ఇవ్వకుండా.. తన ఇంటి గుత్తేదారుల కోసం సర్కారు ఖజానా ఖాళీ చేశారు. మూడేళ్లపాటు సూక్ష్మసేద్యాన్ని అటకెక్కించిన వైకాపా ప్రభుత్వం చివరి రెండేళ్లు అంతంతమాత్రంగానే అమలు చేసింది. దానికీ రూ. 1,170 కోట్లు బకాయిలే. కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకపోగా.. కేంద్ర నిధులతో కలిపి రూ. 1,800 కోట్లకు పైగా మళ్లించారు. ఇంత పెద్ద ఎత్తున బకాయిలున్నాయని ఇప్పుడు నివేదికలిచ్చిన అధికారులే.. నెల కిందటి వరకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తోందని వెనకేసుకొస్తూ ప్రకటనలివ్వడం గమనార్హం. పంటల బీమా ప్రీమియం మొదలుకొని పశు నష్టపరిహారం, సున్నా వడ్డీ రాయితీ తదితర పథకాల వరకు ఇదే రీతిన వ్యవహరించారు. ఇప్పుడేమో 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ బకాయిల్ని కూడా కలిపి లెక్కలు వల్లె వేశారు.

**వ్యవసాయశాఖలో రూ.3 వేల కోట్లకు పైనే**

వ్యవసాయశాఖ పరిధిలో మొత్తం బకాయిలు రూ.3 వేల కోట్లకు పైనే ఉన్నాయి. ఇందులో బీమా సంస్థలకు రాష్ట్ర వాటా, రైతు వాటా కింద రూ. 1,251 కోట్లు జమ చేయాలి. దీన్ని విడుదల చేస్తున్నామంటూ డిసెంబరులోనే అధికారులు వైకాపా సర్కారుకు వంత పాడినా నేటికీ ఇవ్వలేదు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్ర పథకాల కింద చెల్లించాల్సిన మొత్తం రూ. 1,385 కోట్ల బకాయిలున్నాయి. ఇందులో ఆర్‌కేవీవై, ఇతర పథకాల కింద చెల్లించాల్సిన మొత్తమే రూ. 378 కోట్లు. విత్తన రాయితీల కింద మొత్తం రూ. 685 కోట్లు బకాయిలు ఉండగా.. 2019-24 మధ్య ఇవ్వాల్సిందే రూ. 499 కోట్లు అని తేల్చారు. వ్యవసాయ యంత్ర పరికరాల రాయితీ కింద రూ.40 కోట్లతోపాటు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు సాయం కూడా నిలిచిపోయింది. ఎరువులకు సంబంధించి మొత్తం రూ. 250 కోట్ల వరకు ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. రైతుభరోసా కేంద్రాల ఫైబర్‌నెట్, విద్యుత్తు ఛార్జీలు, స్మార్ట్ టీవీల పేరుతో రూ. 50 కోట్లు బకాయిపడింది. రబీ కరవుకు సంబంధించి రూ. 164 కోట్లు చెల్లించాలి.

**ఉద్యాన శాఖలో సూక్ష్మ సేద్య బకాయిలే రూ.1,167 కోట్లు**

ఉద్యాన శాఖలో మొత్తం రూ. 1,645 కోట్లు బకాయిలు పెట్టారు. ఇందులో సూక్ష్మసేద్య బకాయిల కింద 2022-23 సంవత్సరానికి రూ. 560.50 కోట్లు, 2023-24కి రూ. 606.50 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఆయిల్‌పామ్ రైతులకు రూ. 238.50 కోట్లు, ఎంఐడీహెచ్, ఆర్‌కేవీవై పథకాల కింద బకాయిలు రూ. 240 కోట్లు ఉన్నాయి. రైతులకు రాయితీలు కూడా విడుదల చేయకుండా సతాయించారు.

**పశుసంవర్ధకశాఖలో రూ.562 కోట్లు**

పశుసంవర్ధకశాఖ పరిధిలో పశునష్టపరిహార పథకానికి రూ. 126 కోట్ల బకాయిలున్నాయి. 1962 పథకం కింద అంబులెన్స్‌ల నిర్వహణకు రూ. 111 కోట్లు, మందులకు రూ. 66 కోట్లు, వ్యాక్సిన్లకు రూ. 21 కోట్లు, మినీ గోకులాలకు రూ. 178 కోట్లతోపాటు గడ్డి విత్తనాలు, దాణా, సరఫరాదారులకు కూడా ప్రభుత్వం భారీగా బాకీ పడింది.

**సహకార సంఘాలకు ధాన్యం కొనుగోలు కమీషన్ బకాయిలే రూ.947 కోట్లు**

ధాన్యం కొనుగోలుకు సంబంధించి సహకార పరపతి సంఘాలకు కమీషన్ చెల్లిస్తారు. దీనికిగాను పౌరసరఫరాల సంస్థ నుంచి రావాల్సిన బకాయిలు రూ. 947 కోట్లు ఉన్నట్లు లెక్క తేల్చారు. ఇందులో 2019-20 నుంచి రూ.2023-24 మధ్య సేకరణకు సంబంధించి రూ. 821 కోట్లు ఇవ్వాల్సి ఉంది. సహకార సంఘాల కంప్యూటరీకరణకు సంబంధించి రూ. 40 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వడ్డీ రాయితీ, ఇతర పథకాల రూపంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీ మొత్తం రూ. 414 కోట్లు. ఇంటిగ్రేటెడ్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు (ఐసీడీపీ) కింద ఎన్‌సీడీసీ నుంచి విడుదలైన నిధుల్లో ఇంకా ఖర్చు చేయాల్సిన రూ. 261 కోట్లు కూడా ప్రభుత్వ ఖాతాల్లోనే చేరాయి. ఇవన్నీ ఇలా పక్కన పెట్టేసి.. వ్యవసాయ మౌలిక సౌకర్యాల నిధి కింద గోదాముల నిర్మాణానికి రూ. 313 కోట్ల విలువైన పనులు చేస్తే రూ. 240 కోట్లు చెల్లించేశారు. ఇవన్నీ వైకాపా గుత్తేదారులు, అందులోనూ వైకాపా నేతల సన్నిహితులు చేసిన పనులు కావడంతో ఆఘమేఘాలపై చెల్లించేశారు.

**పౌరసరఫరాల సంస్థలో రూ.3,500 కోట్ల బాకీలు**

పౌరసరఫరాల శాఖను వైకాపా సర్కారు అప్పులమయంగా మార్చింది. గత ఐదేళ్లలోనే సుమారు రూ.20 వేల కోట్ల అప్పులు తెచ్చింది. వీటితో కలిపి సంస్థ మొత్తం అప్పులు రూ.36 వేల కోట్లకు పైమాటే. ధాన్యం రైతులతోపాటు సరఫరాదారులకు చెల్లించాల్సింది రూ. 3,500 కోట్లు ఉంది. ఇందులో ధాన్యం బకాయిలే రూ. 1,700 కోట్లు. వాటిని సాధ్యమైనంత త్వరగా ఇవ్వకపోతే 83 వేల మంది రైతులు ఖరీఫ్ సాగుకు తీవ్ర ఇబ్బందులు పడతారు. సోమవారం నిర్వహించిన మీకోసం- ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అధిక శాతం వినతులు ధాన్యం రైతుల నుంచే వచ్చాయి. ఉమ్మడి గోదావరి జిల్లాల నుంచే ఎక్కువ మంది ఫిర్యాదులు చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా అన్నదాతల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## ప్రధాని మోదీతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ

సహకారంపై చర్చించారు. గత ప్రభుత్వం విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరడంతో పాటు మౌలిక వసతుల కల్పన, అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మతులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్లు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేశారు.

ప్రధానితో సమావేశానికి ముందు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసిన సీఎం.. ఆ తర్వాత మరికొందరు మంత్రులను కలిసి వినతులు సమర్పించారు. కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డితో పాటు పలువురు ఎంపీలు చంద్రబాబు వెంట ఉన్నారు.

**ఘనంగా అల్లూరి జయంతి ఉత్సవాలు**

సాయుధ పోరాటం ద్వారా స్వాతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే ప్రాణాలు అర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు అని కొనియాడారు. తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి, మన్యం ప్రజలను చైతన్యవంతం చేసి, రంప తిరుగుబాటు ద్వారా బ్రిటిష్ సైన్యానికి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీరుడు అన్నారు. అటువంటి మహనీయుని చరిత్ర భావితరాల వారికి ఆదర్శం కావాలన్నారు.అల్లూరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా చేపట్టిందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు పార్క్ అభివృద్ధికై అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం.రమేష్ రూ.50 లక్షలు విరాళంగా ప్రకటించారని, పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా టూరిజం పరంగా కూడా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటకులు విడిది చేసేందుకు అనువుగా పార్కును అభివృద్ధిని చేయాలని, విద్యార్థులు, పర్యాటకులు కూర్చునేందుకు బల్లలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. పార్కులో పిల్లలు చదువుకునేందుకు స్టడీ మెటీరియల్ అందించాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిని స్పీకర్ కోరారు. గంజాయి పై ఉక్కుపాదం మోపాలని సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి మురళీకృష్ణను కోరారు. యువత గంజాయి బారిన పడి భవిష్యత్తును పాడుచేసుకోకుండా చూసుకోవాలని హితవు పలికారు. ప్రజలు కూడా గంజాయి నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా స్పీకర్ తెలిపారు.

జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. 1987 జులై 4వ తేదిన పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో జన్మించారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు యొక్క పోరాట స్పూర్తిని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గిరిజనులకు అండగా నిలిచి తెల్లదొరలను ఎదుర్కొనేందుకు గిరిజనులను విప్లవ యోధులుగా తయారు చేసి రంప పోరాటాన్నిసాగించిన మహాయోధుడని తెలిపారు. 1924 మే 7వ తేదిన తెల్లదొరలకు బంధీ కాబడి వీర మరణం పొందారన్నారు.

స్పీకర్ ముందుగా అల్లూరి జయంతి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి సీతారామరాజు ఫొటో ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ అల్లూరి సీతారామరాజు తల్లిదండ్రుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి, మొక్కలను నాటారు. క్షత్రియ సంఘం ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహనికి జిల్లా కలెక్టరు మరియు జాయింట్ కలెక్టరు పూలమాలాలంకరణ చేశారు. చివరిగా బదిలీపై వెళ్లుతున్న జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టిని శాలువాతో స్పీకర్ సత్కరించారు. అదే విధంగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మురళీకృష్ణ , జిల్లా జాయింట్ కలెక్టరు జాహ్నవిలను సత్కరించారు. అనంతరం జిల్లా అధికారులు, జిల్లాయంత్రాంగం తరుపున శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుని ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, క్షత్రియ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**గంజాయి నిర్మూలన సామాజిక బాధ్యతగా తీసుకోవాలి**

రాష్ట్ర హొంశాఖ మంత్రి వంగలపుడి అనిత వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో గంజాయి నియంత్రణకు ఏర్పాటుచేసిన ఉపసంఘం సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.

ఇదివరకు సెబ్(స్పెషల్ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో)కు అనేక బాధ్యతలు అప్పగించడం వల్ల గంజాయిపై ప్రత్యేక దృష్టిని సారించలేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయించిందని వెల్లడించారు. ఇందులో రాష్ట్ర స్థాయిలో ఐజీ స్థాయి అధికారిని, జిల్లా స్థాయిలో ఎస్పీని నియమించి వారికి ప్రత్యేక సిబ్బందిని అందజేసి పదిరోజుల్లో కార్యచరణ ప్రారంభిస్తామని అన్నారు.

ప్రస్తుతం గంజాయి నిర్మూలనకు జిల్లా స్థాయిలో ఉన్న టోల్ ఫ్రీలు కాకుండా రాష్ట్రస్థాయిలో ఒకే టోల్ ఫ్రీ నంబర్‌ను వారం రోజుల్లో ఏర్పాటు చేస్తామని ఆమె వివరించారు. రాష్ట్ర ప్రజలు గంజాయి నిర్మూలన సామాజక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ నిర్మూలన కంటే నియంత్రణ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

**మన్యం ప్రజల హక్కుల కోసం పోరాడుతూ బ్రిటిష్ వారిని సైతం గడగడలాడించిన అల్లూరి**

ప్రాముఖ్యతను తెలియజేస్తుందని రాబోయే కొన్ని తరాలపాటు వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు.

అల్లూరి సీతారామరాజు 127వ జన్మ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2022లో భీమవరంలో అల్లూరి సీతారామరాజు 30 అడుగుల కంచు విగ్రహావిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిదాయకమైన జీవితం చరిత్ర పట్ల ఒక అవగాహన, గౌరవం కలిగించిన్దన్నారు.

ఇది ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ దక్కిన ఒక గొప్ప గౌరవం అని జీవీఎల్ వ్యాఖ్యానించారు.

అమ్మకోసం ఒక మొక్క కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎల్ ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "అమ్మకోసం ఒక మొక్క" (ఏక్ పేడ్ మా కే నామ్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీవీఎల్ నరసింహారావు గారు రైల్వే క్లబ్ నందు మొక్క నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా నుండి బీజేపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**శంకర్ ఫౌండేషన్‌కు ఎల్ఐసీ ఆఫ్ ఇండియా ఆధునిక రెటీనా పరికరాలు బహుకరణ**

శంకర్ ఫౌండేషన్ డాక్టర్లు రవీంద్ర , కృష్ణ , శిరీష , సుపర్ణ , కృష్ణ తేజ , అధికారులు, కే బంగార్రాజు , వేణుగోపాల్ డీజీఎంలు, స్ కే ల్ రావు, ఏజీఎం , తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

శుక్రవారం 05-07-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
జ్యేష్ఠమాసం

| | |
|---|---|
| తిథి | : బ. అమావాస్య తె. 03.43 |
| నక్షత్రం | : ఆరుద్ర తె. 04.31 |
| వర్జ్యం | : ప. 12.50 ల 02.26 |

## గాజువాకలో ఘనంగా వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లా గాజువాక నియోజక వర్గం శ్రీనగర్ ప్రాంతంలో గాజువాక కాపు యువత ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ గాజువాక బిజెపి కన్వీనర్ కరణం రెడ్డి నర్సింగరావు పాల్గొన్నారు. ముందుగా వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలోనే ఎవ్వరికీ లేని ఆదరణ వంగవీటి మోహనరంగా సంపాదించుకున్నారని అన్నారు. ఆయన చనిపోయి మూడు దశాబ్దాలు అయినప్పటికీ నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారంటే, అది వంగవీటి మోహన రంగకే సాధ్యమని అన్నారు నేడు మోహన రంగా జయంతి వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం శుభ పరిణామని అన్నారు. అనంతరం వృద్ధులకు చీరలు,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, వైసిపి,టిడిపి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6 నుండి జగన్నాథ స్వామి కల్యాణ రథోత్సవాలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి పెద్ద బజారు లో గల ఇంద్రద్యుమ్న మందిరం లో కొలువై ఉన్న సుభద్ర బలభద్ర సహిత జగన్నాథ స్వామి వారి కల్యాణ రథోత్సవాలను ఈ నెల 6 నుండి 17 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు దేవాలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల కృష్ణమాచార్యులు తెలిపారు. గురువారం స్థానికం గా విడుదల చేసిన ప్రకటన లో ఆయన పేర్కొంటూ దేవాలయ ట్రస్టీ రొంపిచర్ల సింగరాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించు స్వామి వారి కల్యాణ రథోత్సవాలలో భాగం గా ఈ నెల 6వ తేదీ (శనివారం) ఉదయం స్వామి వారి నేత్రోత్సవం, సాయంత్రం పుసులూరి వేంకట జగన్నాధ్ వేంకట దుర్గా నాగమౌళి దంపతులచే సుభద్ర జగన్నాధుల కళ్యాణోత్సవం, 7వ తేదీ ( ఆదివారం) ఉదయం వార్షిక తొలిపూజఅనంతరం రాధాంగ పూజ, స్వామి వారి తొలి రథాయాత్ర, 8 న(సోమవారం) వేదపురుషావతారం, 9 న(మంగళవారం) మత్స్యావతారం, 10 న( బుధవారం)కుర్మావతారం, 11 న (గురువారం)ఉదయం వరహావతారం, సాయంత్రం తోటకూర అమ్మవారి ఉత్సవం, అనంతరం మహిళలచే లక్ష్మి దేవికి సామూహిక కుంకుమపూజలు, 12 న( శుక్రవారం) నారసింహావతారం, 13 న( శనివారం)వామనావతారం, 14 న ( ఆదివారం) పరుశురామావతారం, 15 న (సోమవారం)శ్రీ రామావతారం, 16 న(మంగళవారం) శ్రీ కృష్ణావ తారం , 17 న (చివరి రోజు బుధవారం) ఉదయం శయన ఏకాదశి సందర్భం గా స్వామి వారు శ్రీ వైకుంఠనారాయణం అవతారం లో భక్తులకు దర్శనమీయనున్నారు. అదే రోజు సాయంత్రం భీమిలి పురవీధుల్లో మారు రథోత్సవం ఊరేగింపు తో స్వామి వారి కల్యాణ రథోత్సవాలు పరి సమాప్తం అవుతాయని, అలాగే స్వామి వారి అవతార ఉత్సవాల్లో భాగం గా ప్రతిరోజు సాయంత్రం అవతార ప్రాశస్త్యం పై ఆధ్యాత్మిక కార్యక్రములు కొనసాగుతాయని దేవాలయ వంశపారంపర్య అర్చకులు కృష్ణమాచార్యులు తెలిపారు.

## పారిశ్రామికవాడలో తెరుచుకోనున్న మూతపడ్డ పరిశ్రమ

వైకాపా ప్రభుత్వంలో వేధింపులు తట్టుకోలేక మూతపడిన పరిశ్రమలు ఒక్కొక్కటిగా తెరుచుకుంటున్నాయి. కృష్ణా జిల్లా గన్నవరం మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలో.. గత తెలుగుదేశం హయాంలో అశోక్ లేల్యాండ్ సంస్థ కర్మాగారాన్ని ఏర్పాటు చేసింది. వైకాపా ప్రభుత్వం తెచ్చిన పారిశ్రామిక వ్యతిరేక విధానాలతో సంస్థను మూసేసింది. అయితే ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం యాజమాన్యంతో సంప్రదింపులు జరిపింది. ప్రభుత్వ చర్చల నేపథ్యంలో ఆగస్టు రెండవ వారం నుంచి ఉత్పత్తి ప్రారంభించేందుకు యాజమాన్యం ముందుకు వచ్చింది.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 05-07-2024

## పురాతన శరీర విజ్ఞాన పరీక్ష - శస్త్ర చికిత్స

భారతీయ పురాతన ఆయుర్వేద నిపుణులు , మహర్షులు మానవ శరీర నిర్మాణమును తెలుసుకొనుటకు వారి వారి ఆశ్రమాలలో శవాలను తీసుకొచ్చి వాటిని కోసి పుర్తిగా పరీక్షించే వారు .

సుశ్రుతములో శరీర పరీక్ష గురించి కొంత వివరణ ఇవ్వబడింది. ఇప్పుడు దాని గురించి మీకు తెలియజేస్తాను. మొదట శరీర స్థానం నందు పూర్తి పరిజ్ఞానం తెలుసుకొవలెను. అటు మనిషుని యొక్క శరీరమును "ద్రుష్ట కర్మం" కు సిద్దం చేసి ప్రతి అవయవ భాగం ను ప్రత్యక్షం గా పరీక్షించ వలెను.

పరీక్షార్ధం నిర్దిష్టమైన మృత కళేబరం తీసుకొనవలెను. వృద్దునిది, ధీర్గకాల రోగ పీడితునది , విషాదుల చేత మృతి నొందినది కాక సర్వాయవ స్పూర్తి నొందినది కలిగి ఉండవలెను. ముందు మృత కళేబరం నందు ఉండు వ్యర్ధములను " వస్థి కర్మం " చేత బయటకి వెడలించి శోధనం చేయవలెను . పిదప ముంజ గడ్డి , దర్భ, నార మొదలగు వాని చేత అన్ని అవయవములను బాగుగా కట్టి చేపలు మొదలగు నీటి జంతువులు తినకుండా ప్రవాహం నందు కొట్టుకొని పోకుండా పంజరస్థం గావించి నిలువయున్న నీటిలో వాగునందు కుళ్లే విధంగా ఉంచవలెను. అలా 7 దినములు నీటిలో ఉంచవలెను. 7 దినములు అయిన తరువాత బాగుగా కుళ్ళిన శరీరమును పైకి దీసి దర్భ, గడ్డి వీని వేళ్ళతో చేసిన కుంచెను గాని , వెదురు కుంచెతో గాని చర్మం , మాంస కండరములు , సిరలు , నరములు , ధమనులు, ఆంత్రము , యక్రుత్తు , ప్లీహము , హృదయము , వ్రుక్కములు , పుప్పుసము, క్లోమము మొదలగు అవయవములును , అస్తులు, అస్థి సంధులు. మొద లగు చర్మ బాహ్య,అంతర అవయవాలను విభజించి బాగుగా పరీక్షించ వలెను.ఈ రీతి శరీర శాస్త్రమును చక్కగా అభ్యసించవలెను .

**శరీర పరీక్ష నేర్చుకునే విదానము.-**

పలుమార్లు శిష్యునకు శవ పరీక్షా విదానం చేసే విధానం చూపించిన తరువాత శిష్యుని చేత స్వయంగా పరీక్ష చేయించవలెను.

**చేదన కర్మం** - సోరపుచ్చ, నూగు దోస , బుడమ, పెద్ద దోస , మొదలగు కాయలను కోసి చూపవలెను .అదే విధంగా ఉత్కర్థనము (పైకి కోయుట ), పరికర్థనము (దిగువకు కొయుట ).మొదలుగునవి కుడా బోధింపవలెను .

**బేధ్య కర్మం** - నీరు నింపిన తిత్తులు గాని , మృతి చెందిన జంతువుల మూత్ర కోశములు గాని , జిగురు వస్తువులలో, లేక పలుచనైన బురదతో నింపిన తోలుతిత్తులను గాని చీల్చి చూపవలెను .

**లేఖ్య కర్మం** - రోమయుక్తమగు చర్మమును పైన , లోపల బేదములు ను చూపవలెను .

**వేద్య కర్మం** - మృత జంతువులు యొక్క సిరలును కలువ కాడలును, మొదలగువానిని వేధించి చూపవలెను. ఇయ్యది కేవలం జలోదరం, మూత్ర వృద్ది మొదలగు వాని యందు ఉపయోగించవచ్చు .

**ఏష్య కర్మం** - పురుగు తినిపోయిన బెజ్జములు గల కొయ్య కర్రల యందు , వెదురు గోట్టములు , తుటి కాడలు, తామర కాడలు, ఎండిపాయిన సొరకాయలు, మొదలగు వానిని ముఖ ములములందు చేయవలసిన శస్త్ర చికిత్సకు ఉదాహరణగా చూపించ వచ్చు. దీనిని ఏషిని అను శలాకమ్ ఉపయోగించి నేర్పించవలెను .

**ఆహార కర్మం** - పనస, మారేడు, దొండ, మొదలగు ఫలముల నుండి గింజలు బయటకు తీయు విద్యను అభ్యసించవలెను. ఈ విదానం నోటిలోని దంతము లను ఉడ దీయుటకు ఉపయొగించ వలెను.

**విశ్రావ్య కర్మం** - విశ్రావ్య కర్మను శాల్మలి ఫలకం నందు మైనం పూసి ప్రతిమలు చేసీ ఆయా ప్రదేశం నందు చీము మొదలగు వానిని స్రవింప జేయవలెను.

**సీవ కర్మం** - మృదువగు వస్త్రములును చర్మం మొదలగు వాని ఎందు యుంచి కుట్టి సేవన కర్మం చేయవలెను .

**స్థల బేధమున శస్త్ర ఉపయోగ బేదములు** - కనుబొమ్మ, కణత, నొసలు, గండ భాగము, కనురెప్ప, క్రింద పెదవి, పంటి చిగురు, చంక, కటి, బొడ్డు, గజ్జ, వీనియందు దిర్యక్ఛేధనం చేయవలెను. అరిచేయి, అరికాలు, వీని యందు చంద్ర మండలా క్రుతి గా ( గుండ్రముగా ) కోయవలెను. గుదము, మేఢ్రము వీని యందు అర్ధ చంద్రాక్రుతిలో కొయవలెను లేనిచో సిరలు, ధమనులు తెగిపోయి మిగుల బాధను కలిగించును. అలగే మానుట చాలా కష్టం. అలానే ఉంటే ఆ గాయం గ్రందిలా తయారగును. కనుక జాగ్రత్త వహించవలెను.

**శస్త్ర చికిత్స చేయు విధానం** - శస్త్ర చికిత్స చేయుటకు పూర్వం రోగి కి చాలా తక్కువ ఆహారం ఇవ్వవలెను. శస్త్ర చికిత్స బాధలు తెలియకుండా ఉండుటకు బాగా మత్తుగా ఉండు మధ్యములను త్రాగిపించవలెను. శస్త్ర చికిత్స ముందు భుజించడం మూలాన "మూర్చ " మొదలగునవి కలవు. మద్య ద్రవ్యములను ఉపయోగించుట చేత బాద తెలియకుండును.





01. రథయాత్ర కోరకు పూరీకి ప్రత్యేక రైళ్ళు (06.07.2024 నుండి 13.07.2024 వరకు)

| రైలు నెం. | ప్రత్యేక రైలు పేరు | బయలుదేరు తేది | ప్రారంభ స్టేషన్ నుండి బయలుదేరు సమయం | పూరీ చేరు సమయం |
|---|---|---|---|---|
| 08333 | సోంపేట - పూరీ | 07.07.24 | 0515 | 1205 |
| 08425 | పలాస - పూరీ | 06 to 13.07.24 | 2100 | 0130 |
| 08345 | గుణుపూర్ - పూరీ | 06.07.24 | 2300 | 0415 |
| 08331 | పలాస - పూరీ | 07.07.24 | 0015 | 0535 |
| 08347 | విశాఖపట్నం - పూరీ | 06.07.24 | 1400 | 2245 |
| 08349 | జగదల్‌పూర్ - పూరీ | 06.07.24 | 1045 | 0045 |
| 08351 | జునాగడ్ రోడ్- పూరీ | 06.07.24 | 0900 | 2130 |

02. రథయాత్ర కోరకు పూరీ నుండి ప్రత్యేక రైళ్ళు (07.07.2024 నుండి 14.07.2024 వరకు)

| రైలు నెం. | ప్రత్యేక రైలు పేరు | పూరీ నుండి బయలుదేరు తేది | పూరీ నుండి బయలుదేరు సమయం | గమ్యం చేరు సమయం |
|---|---|---|---|---|
| 08426 | పూరీ - పలాస | 07 to 14.07.24 | 1640 | 0025 |
| 08334 | పూరీ - సోంపేట | 07.07.24 | 2300 | 0500 |
| 08346 | పూరీ - గుణుపూర్ | 07.07.24 | 2120 | 0730 |
| 08348 | పూరీ - విశాఖపట్నం | 08.07.24 | 0145 | 1030 |
| 08350 | పూరీ - జగదల్‌పూర్ | 08.07.24 | 0015 | 1510 |
| 08352 | పూరీ - జునాగడ్ రోడ్ | 07.07.24 | 1925 | 0850 |

3) 14 & 15.07.2024న పూరీకి ప్రత్యేక రైళ్ళు (బహుదా యాత్ర)

| రైలు నెం. | ప్రత్యేక రైలు పేరు | బయలుదేరు తేది | ప్రారంభ స్టేషన్ నుండి బయలుదేరు సమయం | పూరీ చేరు సమయం |
|---|---|---|---|---|
| 08333 | సోంపేట - పూరీ | 15.07.24 | 0515 | 1205 |
| 08425 | పలాస - పూరీ | 14 & 15.07.24 | 2100 | 0130 |
| 08345 | గుణుపూర్ - పూరీ | 14.07.24 | 2300 | 0415 |
| 08331 | పలాస - పూరీ | 15.07.24 | 0015 | 0535 |
| 08347 | విశాఖపట్నం - పూరీ | 14 & 16.07.24 | 1400 | 2245 |
| 08349 | జగదల్‌పూర్ - పూరీ | 14.07.24 | 1045 | 0045 |
| 08351 | జునాగడ్ రోడ్ - పూరీ | 14.07.24 | 0900 | 2100 |

4) 15 & 16.07.2024న పూరీ నుండి ప్రత్యేక రైళ్ళు (బహుదా యాత్ర)

| రైలు నెం. | ప్రత్యేక రైలు పేరు | పూరీ నుండి బయలుదేరు తేది | పూరీ నుండి బయలుదేరు సమయం | గమ్యం చేరు సమయం |
|---|---|---|---|---|
| 08426 | పూరీ - పలాస | 15 & 16.07.24 | 1640 | 0025 |
| 08332 | పూరీ - పలాస | 16.07.24 | 0400 | 1005 |
| 08334 | పూరీ - సోంపేట | 15.07.24 | 2300 | 0500 |
| 08346 | పూరీ - గుణుపూర్ | 15.07.24 | 2120 | 0730 |
| 08348 | పూరీ - విశాఖపట్నం | 16 & 18.07.24 | 0145 | 1030 |
| 08350 | పూరీ - జగదల్‌పూర్ | 16.07.24 | 0015 | 1510 |
| 08352 | పూరీ - జునాగడ్ రోడ్ | 15 & 17.07.24 | 1925 | 0850 |

5) 16 & 17.07.2024న పూరీకి ప్రత్యేక రైళ్ళు (సున వేష)

| రైలు నెం. | ప్రత్యేక రైలు పేరు | బయలుదేరు తేది | ప్రారంభ స్టేషన్ నుండి బయలుదేరు సమయం | పూరీ చేరు సమయం |
|---|---|---|---|---|
| 08351 | జునాగాడ్ రోడ్- పూరీ | 16.07.24 | 0900 | 2100 |
| 08333 | సోంపేట - పూరీ | 17.07.24 | 0515 | 1205 |
| 08425 | పలాస - పూరీ | 16.07.24 | 2100 | 0120 |
| 08345 | గుణుపూర్ - పూరీ | 16.07.24 | 2300 | 0415 |
| 08331 | పలాస - పూరీ | 17.07.24 | 0015 | 0535 |
| 08349 | జగదల్‌పూర్-పూరీ | 16.07.24 | 1045 | 0045 |

6) 17 & 18.07.2024న పూరీ నుండి ప్రత్యేక రైళ్ళు (సున వేష)

| రైలు నెం. | ప్రత్యేక రైలు పేరు | పూరీ నుండి బయలుదేరు తేది | పూరీ నుండి బయలుదేరు సమయం | గమ్యం చేరు సమయం |
|---|---|---|---|---|
| 08426 | పూరీ - పలాస | 17.07.24 | 1640 | 0025 |
| 08332 | పూరీ - పలాస | 18.07.24 | 0400 | 1005 |
| 08334 | పూరీ - సోంపేట | 17.07.24 | 2300 | 0500 |
| 08346 | పూరీ - గుణుపూర్ | 17.07.24 | 2120 | 0730 |
| 08350 | పూరీ - జగదల్‌పూర్ | 18.07.24 | 0015 | 1510 |

7) 17 & 18.07.2024న పూరీకి ప్రత్యేక రైళ్ళు (అదార్ పనా)

| రైలు నెం. | ప్రత్యేక రైలు పేరు | బయలుదేరు తేది | ప్రారంభ స్టేషన్ నుండి బయలుదేరు సమయం | పూరీ చేరు సమయం |
|---|---|---|---|---|
| 08425 | పలాస - పూరీ | 17.07.24 | 2100 | 0130 |

8) 18 & 19.07.2024న పూరీకి ప్రత్యేక రైళ్ళు (అదార్ పనా)

| రైలు నెం. | ప్రత్యేక రైలు పేరు | పూరీ నుండి బయలుదేరు తేది | పూరీ నుండి బయలుదేరు సమయం | గమ్యం చేరు సమయం |
|---|---|---|---|---|
| 08426 | పూరీ - పలాస | 18.07.24 | 1640 | 0025 |
| 08370 | పూరీ - బ్రహ్మపూర్ | 19.07.24 | 2300 | 0500 |

9) రథయాత్ర సమయంలో ఇతర ప్రత్యేక రైళ్ళు

| రైలు నెం. | ప్రత్యేక రైలు పేరు | బయలుదేరు తేది | ప్రారంభ స్టేషన్ నుండి బయలుదేరు సమయం | పూరీ చేరు సమయం |
|---|---|---|---|---|
| 08383 | రాయపూర్ - పూరీ | 06 & 14.07.24 | 0600 | 2300 |

10) రథయాత్ర సమయంలో ఇతర ప్రత్యేక రైళ్ళు

| రైలు నెం. | ప్రత్యేక రైలు పేరు | బయలుదేరు తేది | ప్రారంభ స్టేషన్ నుండి బయలుదేరు సమయం | గమ్యం చేరు సమయం |
|---|---|---|---|---|
| 08384 | పూరీ - రాయపూర్ | 08 & 16.07.24 | 0245 | 1600 |

UTS మొబైల్ నందు అన్‌రిజర్వ్‌డ్ పేపర్ లెస్ టికెట్ కొరకు

ECOR YATRA APP UTS ON MOBILE

లేదా ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోండి

డయల్ 139 ఒకే నెంబరు రైలుకు సంబంధించిన ఏదైన సహాయ విచారణలు & ఫిర్యాదులు కొరకు

రథయాత్ర మొబైల్ యాప్

ECOR రథయాత్ర మొబైల్ యాప్ ECOR YATRA అన్ని సమాచారముల కొరకు చూడండి

గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ డౌన్‌లోడ్ చేయండి

ఈస్ట్ కోస్ట్ రైల్వే

రథ యాత్ర కాలంలో రిజర్వుడ్ స్పెషల్ ఫేర్ రైళ్ళు మినహా పూరీకి రాను మరియు పోను నడిపే అన్ని రథయాత్ర ప్రత్యేక రైళ్ళు అన్ రిజర్వుడ్ స్పెషల్ ఫేర్ రైళ్ళుగా నడుస్తాయి.

పూరీకి రాను & పోను వయా పలాస అన్ని రైళ్ళు కుర్దారోడ్ బై పాసింగ్ వయా అరుగుల్ - హరిపూర్ గ్రామ్ నడిస్తాయి.

D-1/24-25 www.facebook/@EASTCOASTRailway1 www.twitter/@EastCoastRail www.instagram.com/cproecor


## మాజీ ఎమ్మెల్యే చేతులు మీదుగా నూతన సర్పంచ్ నియామిక ఉత్తర్వులు అందుకున్న వడ్డాది లక్ష్మి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతులు మీ నూతన సర్పంచ్ గా నియామక ఉత్తర్వులు అందుకున్న గంగాడ గ్రామం వైసిపి వైస్ సర్పంచ్ శ్రీమతి వడ్డాది లక్ష్మి నాయకులు, అధికారులు అందరినీ సమన్వయం చేసుకుని గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేని కృషి చేసి తద్వారా ప్రజల మన్న నలు పొందాలని సూచిస్తూ నూతన సర్పంచ్ ను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీ పురం నియోజకవర్గం, బలిజీపేట మండలం, గంగాడ గ్రామానికి చెందిన వైసిపి సర్పంచ్ దివంగత గంటలతా మంగేస్కర్ ఇటీవల కాలంలో అనారోగ్య కారణంగా అకాల మరణం చెందగా కాలీ అయిన సర్పంచ్ స్థానంలో అదే గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్ శ్రీమతి వడ్డాదిలక్ష్మి ని సర్పంచ్ గా నియామకం చేస్తూ పంచాయతీ శాఖ అధికారులు ఉత్తర్వులను జారీ చేయగా, నేడు పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు క్యాంప్ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా గ్రామ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో నూతనంగా నియామకం కాబడిన సర్పంచ్ లక్ష్మి, భర్త అత్చుతరావు లకు ఆ ఉత్తర్వులను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సర్పంచ్ ను ఆశీర్వదిస్తూ గ్రామ నాయకులను, అధికారులు సమన్వయం చేసుకుంటూ అందరూ కలిసికట్టుగా నడుచుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తద్వారా ప్రజల మన్ననలు పొందాలని ఆకాం క్షించారు. మీకు అండగా తానెప్పుడూ ఉంటానని గ్రామ నాయకులకు, కార్య కర్తలకు మాజీ ఎమ్మెల్యే భరోసాను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గంట సూర్యనారాయణ, బొమ్మి నారా యణరావు, గంట వెంకట నాయుడు, ఎంపిటీసీ డర్రు శంకరరావు, ఎక్స్ ఎంపీటీసీ సబంగి జగన్, నాయకులు వేగిరెడ్డి శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్థానిక పార్వతిపురం సుందరయ్య భవనంలో అల్లూరి జయంతి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిఐటియు నాయకులు గొర్లి సన్యాసి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసు కొచ్చిన వారిలో ఆయన ఒకరు నేడు అల్లూరి సీతారామరాజు మనకెంతో ఆదర్శం మన భారతదేశం సంపూర్ణ స్వరాజ్యం కావాలని పోరాటం చేశారు. కానీ నేడు అల్లూరి కోరుకున్న స్వరాజ్యం ఎక్కడ కనిపించడం లేదు. నేడు భారతదేశంలోని బిజెపి పరిపాలన చేస్తుంది. ఎక్కడ చూసిన మతపరమైన గొడవలకు దారితీస్తుంది కుల మతతత్వం దాడులకు గురిచేస్తుంది. ప్రజాస్వామ్యాన్ని అణచి వేస్తోంది. నిరంకుశ వలన తీసుకువస్తుంది. కనుక అల్లూరి స్ఫూర్తితో మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. అని చెప్పారు అదేవిధంగా కార్య క్రమాన్ని ఉద్దేశించి నేడు బిజెపి ప్రభుత్వం విద్యార్థులకు నష్టం కలిగించే విద్యా విధానాలు తీసుకువచ్చింది. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో స్కూల్స్ ని మూసివేస్తోంది. అందుకని అల్లూరి స్ఫూర్తితో పోరా టాలు చేయాల్సిన అవసరం ఉంది. అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.అఖిల్ ,సురేష్, హైబు, మమత, బెనర్జీ పాల్గొన్నారు.

## కూతురు ప్రేమ పెళ్లితో కన్నపేగు కుమిలింది



**మంగళగిరి:** కన్నకుమార్తె పెళ్లి చేసుకుని రావడంతో అమెపై ఉన్న మమకారంతో కన్నపేగు రోదించింది. మైనార్టీ తీరిన యువతి ఓ యువకుడిని ప్రేమించి పెళ్లిచేసుకుని నేరుగా గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణ పోలీసుస్టేషన్ చేరుకుంది. తమకు రక్షణ కల్పించాలని మైనార్టీ తీరినందున వివాహం చేసుకున్నట్లు పోలీసులకు వివరించారు. సమాచారం తెలుసుకున్న యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అది ప్రేమకాదు ఆకర్షణ మాత్రమే ఇంటికి వెళదాం రమ్మని కోరారు. ఇందుకు ఆ యువతి నిరాకరించింది. ఎంతో మమకారంతో పెంచి పెద్దచేసిన కుమార్తె ఇంట్లో ఎవరికీ తెలియకుండా మరొకరిని పెళ్లిచేసుకోవడం జీర్ణించుకోలేకపోయారు. గుండెలవిసేలా స్టేషన్ వద్ద రోదించారు. దాదాపుగా గంటపాటు యువతిని తీసుకువెళ్లేందుకు కుటుంబ సభ్యులు తీవ్ర ప్రయత్నం చేశారు. ఇందుకు పోలీసులు నిరాకరించారు. పెళ్లిచేసుకుని వచ్చిన కుమార్తెను చూసి తల్లి, తండ్రి కుప్పకూలిపోయారు. బంధువులు ఎంత ప్రయత్నించినా తిరిగి వచ్చేందుకు యువతి అంగీకరించలేదు. ఈ పరిస్థితుల్లో పెళ్లిచేసుకుని వచ్చిన యువతీ యువకులపై కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనితో పోలీసులు ప్రేమికులను కార్లో ఎక్కించి పంపించేందుకు ప్రయత్నించారు. కారుకు అడ్డుపడి ఇంటికి వెళదాం రమ్మన్నా యువతి రాకుండా వెళ్లిపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ ఘటన చూసిన వారందరికీ కళ్లలో నీళ్లు తిరిగాయి.

## నూతన కలక్టర్ కు అభినందనలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లా నూతన కలక్టర్ హరేందర్ ప్రసాద్ గారు ని మర్యాద పూర్వకముగా కలిసిన జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, విశాఖ అంత ర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు,నేవల్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు..గురువారం కలక్టర్ కార్యాలయం లో నూతన కలక్టర్ కు సింహాద్రి నాధుడు జ్ఞాపిక అందచేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి కి, జర్నలిస్ట్ ల సమస్యలు పరిస్కారం కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుంది అని కలక్టర్ పేర్కొన్నారని శ్రీను బాబు చెప్పారు. సింహాద్రి నాధుడు దేవస్థానం విశిష్టతను గొప్పతనాన్ని శ్రీను బాబు వివరించారు.

## స్వామి వివేకానందకు ఘన నివాళులు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం స్వామి వివేకానంద వర్థంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరైన జడ్పీటీసీ గాడు వెంకటప్పడు స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భారత జాతి ఘన కీర్తిని అమెరికాలో చికాగో నగరం లో చాటి చెప్పి దేశానికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఆయన కొనియాడారు. నేటి తరం యువత ఆయన్ను ఆదర్శం గా తీసికొని కొంతయినా సమాజ సేవ చేయాలని కోరారు. కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి, సింగనబంద సర్పంచ్ గాడు వెంకట నారాయణ తెలుగుదేశం నాయకులు గాడు తాతినాయుడు, జి ఎల్లయ్య, ఎంఈఓ శివరాణి, ఈఓపిఆర్ డి అప్పలరాజు, గృహ నిర్మాణ శాఖ ఏఈ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి, తగరపువలస ప్రాంతాల్లో విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు 117 వ జయంతి వేడుకలు గురువారం ఘనం గా జరిగాయి. స్థానిక సాగర తీరం వద్ద గల అల్లూరి పార్కులో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి త్యాగనిరతిని వారు కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయకులు నరేంద్రకుమార్, చురకల రమణ, మారోజు సంజీవ్ కుమార్, కాసరపు నాగరాజు,, పెంటపల్లి యోగీశ్వరరావు, కొక్కిరి అప్పన్న, కనకల అప్పలనాయుడు, పి లక్ష్మీ కుమారి బీజేపీ నాయకులు రామానాయుడు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయం లో** : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న భీమిలి జడ్పీటీసీ గాడు వెంకటప్పడు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు భారతదేశం ఎల్లప్పుడూ గుర్తించుకొంటుందని అన్నారు. కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి, సింగనబంద సర్పంచ్ గాడు వెంకట నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు గాడు తాతినాయుడు, జి ఎల్లయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**తగరపువలస లో:** జీవీఎంసీ 2 వ డివిజన్ తగరపువలస లో జరిగిన కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొప్పల రమేష్ అల్లూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆయన నోట్ పుస్తకాలును అందజేశారు. కార్యక్రమం లో పలువురు పాల్గొన్నారు.

**సీఐటీయూ ఆధ్వర్యంలో** : చిట్టివలస సీఐటీయూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న సిపిఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి అల్లూరి అల్లూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు రవ్వ నర్సింగరావు, ఎస్ అప్పలనాయుడు, శ్రీనివాస వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# బరువు తగ్గించే ఈ పానీయాలను ఇంట్లోనే తయారు చేసుకోండి




బరువు తగ్గాలని నిర్ణయించుకునే వారు తమ డైట్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నప్పుడు కేలరీలు చాలా ముఖ్యమైనవి. అందువల్ల, బరువు తగ్గే సమయంలో చక్కెర మరియు అధిక కేలరీల శీతల పానీయాలు తీసుకోకూడదు.

మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నప్పుడు, మీరు ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోగల కొన్ని రుచికరమైన పానీయాలు ఇక్కడ ఉన్నాయి. శరీరానికి ఆహ్లాదకరంగానూ, నాలుకకు రుచిగానూ, బరువు తగ్గడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. నీరు మరియు ఇతర గృహోపకరణాల నుండి బరువు తగ్గించే పానీయాలను తయారు చేయవచ్చు.

**అల్లం మరియు నిమ్మకాయ పానీయం:** అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటిపైరేటిక్ లక్షణాలు ఉన్నాయి. కొన్ని పరిశోధనల ప్రకారం, అల్లం కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. బరువును కూడా తగ్గిస్తుంది. బ్లెండర్‌లో అల్లం మరియు నీరు వేసి బాగా కలపాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని గ్లాసులో పోసి నిమ్మరసం వేయాలి. తర్వాత బాగా కలపాలి. చిటికెడు వేయించిన జీలకర్ర పొడిని వేసి కలపాలి మరియు అల్లం నిమ్మకాయ డ్రింక్ తాగడానికి సిద్ధంగా ఉంది.

**జీలకర్ర పానీయం:** జీలకర్రలో థైమోక్వినోన్ అనే ప్రత్యేకమైన పదార్థం ఉంది, ఇది బరువు తగ్గడంలో ప్రభావ వంతంగా ఉంటుంది. జీలకర్ర చాలా అధిక ఉష్ణ నిరోధక లక్షణాలను కలిగి ఉంది. జీలకర్రలో కేలరీలు చాలా తక్కువ. ఇది జీవక్రియను పెంచడానికి మరియు జీర్ణక్రియను మెరుగు పరచడానికి కూడా సహాయపడుతుంది.

మీరు జీలకర్రను ఒక గ్లాసు నీటిలో నానబెట్టి, రాత్రంతా ఉంచండి. దీనిని వడగట్టి ఉదయాన్నే తాగవచ్చు. అలాగే జీలకర్రను నీళ్లతో మరిగించి తాగితే శరీర బరువు తగ్గుతుంది.

**దాల్చిన చెక్క పానీయం:** దాల్చిన చెక్క రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని కొవ్వు పదార్థాలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. నీటిని వేడి చేసి దాల్చిన చెక్క పొడి వేయాలి. బాగా మరిగిన తర్వాత నిమ్మరసం వేసి గోరువెచ్చగా అయిన తర్వాత తాగాలి. ఇది శరీరానికి బలాన్ని ఇస్తుంది మరియు బరువు తగ్గిస్తుంది.

**పుదీనా మరియు నిమ్మకాయ:** బరువు తగ్గడంలో పుదీనా చాలా ఎఫెక్టివ్ ఫుడ్. పుదీనాలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీనితో తయారుచేసిన పానీయం బరువు తగ్గడానికి ఉపయోగ పడుతుంది. ఒక పాత్రలో నీళ్ళు, పుదీనా ఆకులు వేసి మరిగించాలి. అది ఉడికిన తర్వాత అందులో నిమ్మరసం వేసి తాగాలి. మీరు ఉడికించిన పుదీనా ఆకులను కూడా తినవచ్చు.

**సబ్జా నీరు:** సబ్జా లేదా చియా గింజలు పొట్టలోని కొవ్వును తగ్గిస్తాయి. సబ్జా విత్తనాలు చాలా తక్కువ ధరలకు లభించే అత్యంత ఉపయోగకరమైన ఆహారం. సబ్జా వాటర్ బరువు తగ్గడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సబ్జా గింజలు నానబెట్టి తాగడం. లేదా అందులో నిమ్మరసం కలుపుకుని రెగ్యులర్‌గా తాగితే బరువు తగ్గుతారు.

**దాల్చినచెక్క మరియు నల్ల మిరియాల టీ:** దాల్చిన చెక్క రక్తంలో గ్లూకోజ్ స్థాయిని మెరుగుపరచడంలో సహాయ పడుతుంది మరియు శరీరంలోని కొవ్వు ప్రభావాలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. నల్ల మిరియాలు మీ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. దాల్చిన చెక్కలను నీటితో ఉడకబెట్టి, గోరు వెచ్చగా ఉండే వరకు చల్లబరచండి. తర్వాత ఎండుమిర్చి, నిమ్మరసం వేసి బాగా కలిపి తాగాలి.

**గూస్బెర్రీ మరియు అల్లం రసం:** ఉసిరికాయలోని కార్బోహైడ్రేట్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. 1/4 కప్పు నీరు, తరిగిన ఉసిరి మరియు అల్లం కలపండి, మిశ్రమాన్ని ఒక గ్లాసులో వడకట్టి ఉప్పు కలపండి. బాగా కలిపి త్రాగాలి.

**మెంతి నీరు:** మెంతి గింజలు పురాతన భారతీయ వంటకాలలో ఒక భాగం. సుగంధ ద్రవ్యాలు వారి స్వంత శ్రేష్ఠతను కలిగి ఉంటాయి. ఇది నిరోధకతను పెంచింది. ఇది శరీరం నుండి హానికరమైన టాక్సిన్స్ ను కూడా తొలగిస్తుంది. మెంతి గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం ఆ నీటిని తాగండి.

**నిమ్మరసం:** నిమ్మ పండు నుండి తయారైన పానీయం సాధారణంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. నిమ్మరసం రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల శరీర బరువు తగ్గుతుంది. గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, ఉప్పు కలిపి తాగితే బరువు తగ్గుతారు. ఔషధ గుణాలున్న ఇతర పానీయాలతో పాటు నిమ్మరసం కూడా తాగడం శరీరానికి మేలు చేస్తుంది.

# జుట్టుకు సంబంధించి ఈ సింపుల్ హోం రెమెడీస్ ట్రై చేయండి



స్త్రీలు జుట్టు రాలడం, చుండ్రు, నెరిసిన జుట్టు వంటి సమస్యలతో బాధపడడం సహజమే. దాని కోసం ఖరీదైన డబ్బు ఖర్చు చేయకుండా, ఇంటి నివారణలను ప్రయత్నించండి.

ఈ రోజుల్లో చాలా మందికి హోమ్ రెమెడీస్ అంటే చాలా మంది ఇష్టపడే ఉత్పత్తులు, టీవీలో చాలా అందంగా కనిపించే ఉత్పత్తులే. కానీ దాని వెనుక దాగి ఉన్న రసాయనాలు వారి దృష్టికి రావడం లేదు.

బ్యూటీ ప్రొడక్ట్స్ మరియు హెయిర్ షాంపూలు, కండీషనర్లు మొదలైన వాటిలో మితిమీరిన రసాయనాలు జుట్టును మరింత దెబ్బతీస్తాయి. కానీ కొన్ని హోం రెమెడీస్ జుట్టు రాలడం, చిట్లడం మరియు చుండ్రును వదిలించుకోవడానికి చాలా సులభం.

హోం రెమెడీస్ వాడాలంటే చాలా ఓపిక అవసరం. ఎందుకంటే ఈరోజు వాటిని ఉపయోగిస్తే రేపటికిరేపు ఫలితాలు రావు. దీన్ని కొన్ని వారాల పాటు వాడితే తప్పకుండా ఫలితం ఉంటుంది. అది కూడా శాశ్వతం.

అత్యంత కలుషిత వాతావరణం, ఆహారం మరియు జీవనశైలి కారణంగా ఈ రోజుల్లో జుట్టు సమస్యలు సర్వసాధారణం. దీన్ని పోగొట్టుకోవడానికి కొన్ని హోం రెమెడీస్ చెప్పబోతున్నాం. మీరూ ఒకసారి ప్రయత్నించండి

**జుట్టు రాలడం సమస్యకు మందారం**

మందార ఆకులను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. తర్వాత ఆలివ్ ఆయిల్ మరియు పచ్చి పాలతో కలిపి రుబ్బండి. ఈ ప్యాక్‌ని జుట్టుకు పట్టించండి.

హెయిర్ మాస్క్‌ను 20 నుండి 25 నిమిషాల పాటు అలాగే ఉంచి, మిగిలిన మందార నీటిని కడిగి, చివరగా గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి.

**ఉసిరికాయ:** విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న ఉసిరికాయ జుట్టు రాలడానికి ఉపయోగ పడుతుంది. తలకు పట్టిస్తే జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. దీని వినియోగం కూడా బాగానే ఉంది.

ఉసిరికాయను చూర్ణం చేసి దాని రసాన్ని తీయండి.

రెండు చెంచాల ఉసిరికాయ రసానికి రెండు చెంచాల నిమ్మరసం కలపండి.

దీన్ని సరిగ్గా మిక్స్ చేసి తలకు పట్టించి ఆరనివ్వాలి. దీని తర్వాత వేడి నీటితో కడగాలి.

**టమోటో:** మీకు చుండ్రు సమస్య ఉంటే, టమోటా పండును ఉపయోగించండి. టొమాటోలను మిక్సీలో లేదా గ్రైండర్‌లో వేసి బాగా రుబ్బుకోవాలి. దాని రసాన్ని ఒక గిన్నెలోకి పిండాలి కావాలంటే కొబ్బరినూనెతో కలుపుకోవచ్చు. అలాగే, కేవలం టొమాటో రసాన్ని నేరుగా స్కాల్ప్ మరియు చుండ్రు ఉండే ప్రాంతాలకు అప్లై చేయవచ్చు. టమాటా రసాన్ని పది నిమిషాల పాటు బాగా మసాజ్ చేయాలి మసాజ్ చేసిన తర్వాత దాదాపు ఇరవై నిమిషాల పాటు ఇలాగే వదిలేయండి. తర్వాత నీళ్లలో తలను బాగా కడగాలి ఇలా వారానికి రెండు సార్లు చేస్తే చుండ్రు నుండి శాశ్వత ఉపశమనం పొందవచ్చు. ఇలా నెల రోజుల పాటు నిరంతరంగా ఈ విధానాన్ని అనుసరించడం వల్ల రాబోయే రోజుల్లో చుండ్రు వచ్చే అవకాశం ఉండదు.

**మీ జుట్టు దుర్వాసన వస్తుంటే నిమ్మరసం వాడండి:** ఒకటి నుండి రెండు కప్పుల గోరువెచ్చని నీటిలో రెండు టీస్పూన్ల నిమ్మరసం కలపండి. తేలికపాటి క్లెన్సర్ ఉపయోగించి మీ జుట్టును కడగాలి. కడిగే సమయంలో చివర్లో నిమ్మరసం మిశ్రమంతో శుభ్రం చేసుకోవాలి.

కొన్ని నిమిషాల పాటు అలాగే వదిలేయండి. తర్వాత నీటితో బాగా కడగాలి. ఇలా వారానికి రెండు సార్లు చేయండి. జుట్టు చెడు వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియాతో పోరాడటానికి ఇది సహాయపడుతుంది. అంతే కాదు నిమ్మకాయ చుండ్రుతో పోరాడుతుంది.

**నెరిసిన జుట్టు సమస్య ఉంటే...** నాలుగు నుండి ఐదు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెలో కొన్ని కరివేపాకులను జోడించండి. మీడియం వేడి మీద మరిగించి, ఆపై తక్కువ మంట మీద ఉంచండి చల్లబడిన నూనెను ప్రతిరోజూ జుట్టుకు అప్లై చేయవచ్చు. ఈ నూనెను పెరుగు లేదా మజ్జిగలో కలిపి తలస్నానానికి ముందు తలకు పట్టించాలి. దీనివల్ల జుట్టు కూడా ముదురు రంగులో మెరిసిపోతుంది.

# కొలెస్ట్రాల్ కరిగించే టీ



కొలెస్ట్రాల్ అనేది మైనం లాంటి పదార్థం. శరీరంలో హార్మోన్లు, విటమిన్లు, కొత్త కణాలు ఉత్పత్తి చేయడానికి కొలెస్ట్రాల్ తోడ్పడుతుంది. అయితే, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితేనే అనారోగ్యాల ముప్పు పెరుగుతుంది. అధిక కొలెస్ట్రాల్ సమస్యను సైలెంట్ కిల్లర్ అనొచ్చు. ప్రతి 1 మిల్లీ గ్రాము చెడు కొవ్వు పెరిగితే గుండెపోటు పెరిగే ప్రమాదం ఒకశాతం పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ మితిమీరితే హైపర్‌టెన్షన్, స్ట్రోక్, గుండె పోటు, గుండె సమస్యలు, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల, ఊబకాయం ముప్పు పెరుగుతుంది. ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ కపిల్ త్యాగీ కొలెస్ట్రాల్‌ను కరిగించే కొన్ని ఆయుర్వేద చిట్కాలు మనతో పంచుకున్నారు.

**వేప ఆకులు** : వేప ఆకుల్లో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, లిపిడ్ రెగ్యులేటింగ్ లక్షణాలు సమృద్ధిగా ఉంటాయి. వేపాకులు తీసుకుంటే కొలెస్ట్రాల్ కరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దీని కోసం వేప ఆకులను నీడలో ఎండబెట్టి పొడి చేసుకోవాలి. ఒక గ్లాస్ నీటిలో ఒక స్పూన్ వేప పొడి వేసి మరిగించాలి. ఈ కషాయాన్ని రోజుకు 2 నుంచి 3 సార్లు తాగితే మేలు జరుగుతుంది. మీరు లేత వేప ఆకులు తిన్న కొలెస్ట్రాల్ కరుగుతుంది.

**తులసి ఆకులు** : ప్రతి ఒక్కరి ఇంట్లో దాదాపు తులసి మొక్క ఉంటుంది. శరీరంలో కొలెస్ట్రాల్‌ను కరిగించడానికి తులసి ఆకులు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. తులసి శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. మీరు అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతుంటే, తలసి ఆకులను శుభ్రం చేసి, ఎండబెట్టండి. వాటిని టీగా ఉపయోగించండి. నీటిని మరిగించి అందులో తులసి ఆకులను వేసి మరిగించాలి. రోజూ ఈ టీ తాగితే, అధిక కొలెస్ట్రాల్ కరుగుతుంది. రోజూ తులసి ఆకులు నమిలినా కొలెస్ట్రాల్ సమస్యకు చెక్ పెట్టవచ్చు.

**నేరేడు ఆకులు** : నేరేడు ఆకులు కొలెస్ట్రాలను నియంత్రించడానికి సహాయపడతాయి. నేరేడు ఆకులలో ఆంథోసైనిన్‌లు, యాంటీఆక్సిడెంట్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. తాజా నేరేడు ఆకులను నీడలో ఎండబెట్టి పొడిగా చేయండి. ఆ తర్వాత, ఈ పొడిని నీళ్లలో వేసి మరిగించాలి. ఈ కషాయాన్ని రోజుకు 2-3 సార్లు త్రాగాలి.

**మెంతి ఆకులు** : మెంతి ఆకులు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి సహాయపడతాయి. ఈ ఆకులలో కొలెస్ట్రాల్‌ను కరిగించే ఫైబర్ ఉంటుంది. మీ వంటల్లో, సలాడ్స్‌లో మెంతి కూరను చేర్చండి. అంతే కాకుండా తాజా మెంతి ఆకులను బాగా కడిగి నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. ఆ నీటిని ఉదయం పూట తాగండి.

# వర్షాకాలంలో ఈ పండ్లు తింటే ఇన్ని ప్రయోజనాలా?



వర్షాకాలంలో రుచికి, ఆరోగ్యానికి రెండింటికీ మేలు చేసే కొన్ని విషయాలు ఉన్నాయి. వీటిలో ఒకటి జామున్. దీనిని ఇండియన్ బ్లాక్‌బెర్రీ లేదా బ్లాక్ ప్లం అంటారు. ఈ పండును వర్షాకాలంలో తప్పనిసరిగా తినాలి. చాలా మందికి దాని పుల్లని, ఆస్ట్రిజెంట్ లేదా చప్పగా ఉండే రుచిని ఇష్టపడరు. కానీ ఈ బెర్రీలు కూడా తీపిగా ఉంటాయి. ముఖ్యంగా డయాబెటిక్ పేషెంట్లు బ్లాక్ బెర్రీస్ తప్పనిసరిగా తినాలి.

జామున్‌లో విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. జామున్ ఐరన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం గొప్ప మూలం. అందుకే బ్లాక్‌బెర్రీస్ తినడం వల్ల చర్మంలో హిమోగ్లోబిన్ పెరగడానికి మేలు జరుగుతుంది.

**యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం:**

ఇందులో ఫ్లేవనాయిడ్‌లు, ఆంథోసైనిన్‌లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లుగా పని చేస్తాయి. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తుంది. అదనంగా గుండె జబ్బులు, మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది.

**రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది:**

ఇందులో జంబోలన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది పిండి పదార్థాన్ని చక్కెరగా మార్చే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీని వల్ల డయాబెటిక్ పేషెంట్లకు ఇది చాలా మేలు చేస్తుందని చెబుతున్నారు వైద్యులు. బ్లక్ బెర్రీలు తినడం రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో, ఇన్సులిన్ సెన్సిటివిటీని సాధారణీకరించడంలో సహాయపడుతుంది.

**జీర్ణక్రియకు మేలు:**

ఇది కాకుండా, జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారు కూడా ప్రతిరోజూ బ్లాక్ బెర్రీలు తినాలి. ఇవి ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైమ్‌లను పెంచి మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

**నోటి ఆరోగ్యానికి మేలు**

బ్లాక్ బెర్రీలు ఆస్ట్రింజెంట్ రుచి చిగుళ్ళలో బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది. చిగుళ్ళ వాపును తగ్గిస్తుంది. నోటిపూత, నోటి దుర్వాసన వంటి సమస్యలలో జామున్ చాలా మేలు చేస్తుంది.

**చర్మానికి ప్రయోజనకరమైనది:**

వర్షాల సమయంలో చర్మం పొడిబారడం, మొటిమలు వంటి సమస్య ఉన్నవారికి ఇవి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయి. అంతేకాకుండా ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చర్మ బ్యాక్టీరియాను తొలగిస్తుంది.

## కిడ్నీలు ఆరోగ్యంగా వుండాలంటే ఇవి తినాలి

కిడ్నీలు. మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కిడ్నీ ఒకటి. మూత్ర పిండాలను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు ఈ క్రింది చిట్కాలను పాటిస్తే ప్రయోజనం కలుగుతుంది. అవేమిటో తెలుసుకుందాము.

నిమ్మకాయ నీటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది మీ మూత్ర పిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఎర్ర ద్రాక్షలో విటమిన్ బి6, ఎ ఉన్నాయి, ఇవి మూత్రపిండాలను శుభ్రంగా ఉంచుతాయి.


కొత్తిమీర మూత్రపిండాలకు చాలా ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది, కొత్తిమీర నీటిని తీసుకోవచ్చు.

కిడ్నీని శుభ్రం చేయడానికి రెడ్ క్యాప్సికమ్ బెస్ట్ ఆప్షన్.

కిడ్నీలా కనిపించే రాజ్మా కిడ్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

డాండెలైన్ రూట్ నుండి తయారైన టీ తీసుకోవడం వల్ల కిడ్నీలు శుభ్రపడతాయి.

ఖర్జూరాలను రోజంతా నీళ్లలో నానబెట్టి తింటే కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయి.



# మందారం టీ తో కొలెస్ట్రాల్ కు చెక్



మందారం టీ. ఇది యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉండటం వల్ల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. మందార మొక్కలో బీటా కెరోటిన్, విటమిన్ సి, ఆంథోసైనిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ మందార టీలో ఉన్న ఇతర ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. శరీరం వాపులకు ఏమయినా గురైతే దానిని తగ్గించేందుకు మందార టీ మేలు చేస్తుంది. మందార టీలోని ప్రత్యేక గుణాలు రక్తపోటును తగ్గిస్తాయి.

మందార టీ తాగితే కొలెస్ట్రాల్ తగ్గుతుంది, ఆరోగ్యంగా వుంటారు. బరువు తగ్గాలనుకునేవారు మందార టీ తాగితే ఉపయోగం వుంటుంది. వ్యాధి కారక బ్యాక్టీరియాతో మందార టీ పోరాడుతుంది. కాలేయ ఆరోగ్యానికి మందార టీ ఎంతో మేలు చేస్తుంది.

# అన్నం ఇలా వండి తింటే బరువు పెరగరు



బియ్యంలో చాలా రకాలు ఉంటాయి. ఒక్కో రకానికి ఒక్కో ప్రత్యేక రుచితో పాటు పోషక విలువలు ఉంటాయి. ఈ అన్నం తింటే ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. అయితే, ఇవి మనం ఎలా వండాం ఎలా తిన్నామనేదానిపై కూడా ఆధారపడి ఉంటుంది. కాబట్టి, అన్నం సరిగ్గా ఎలా వండాలో కూడా తెలుసుకోండి.

**అన్నం** : కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అన్నం తినకూడదని అనుకుంటారు. కానీ, ఆయుర్వేద డాక్టర్ చైతాలీ రాథోడ్ ఇదే విషయంలో బరువు తగ్గడం, షుగర్, థైరాయిడ్, పిసిఓడి వంటి సమస్యలు ఉన్నప్పటికీ అన్నం తినొచ్చని చెబుతున్నారు. అందుకోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

**బియ్యంలోని పోషకాలు** : అన్నం సరిగ్గా వండి తింటే బియ్యం గరిష్ఠ ప్రయోజనాలు పొందొచ్చు. అది ఎలా వండాలో సరైన పద్ధతి, అన్నం తినడం వల్ల కలిగే లాభాలు తెలుసుకోవాలి. బియ్యం కార్బోహైడ్రేట్స్‌కి మంచి మూలం. ఇవి శరీరానిక శక్తిని అందిస్తాయి. గ్లూటెన్ రహితమైనది, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, బి విటమిన్స్ వంటి అనేక ముఖ్య పోషకాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా తక్కువ సోడియం కంటెంట్ ఉంటుంది. బియ్యం ఫైబర్‌కి మూలం. జీర్ణక్రియకి హెల్ప్ అవుతుంది. రక్తంలో చక్కెరని కంట్రోల్ చేస్తుంది.

**ఎలా వండాలి** : బియ్యాన్ని వండే ముందు వాటిని డ్రై రోస్ట్ చేయాలి. ఇలా బియ్యాన్ని వేయించి డబ్బాలో స్టోర్ చేసుకోవచ్చు. దీని వల్ల రుచి పెరగడమే కాకుండా స్టార్చ్ కూడా తగ్గుతుంది. అన్నం మొత్తగా కాకుండా పొడిపొడిగా వస్తుంది.

**ఉడికించడం** : వేయించిన బియ్యాన్ని 1 కప్పు రైస్‌కి 4 కప్పుల నీరు పోసి 1 టేబుల్ స్పూన్ ఆవు నెయ్యి కొద్దిగా ఉప్పు వేసి ఉడికించండి. అన్నం ఉడికిన తర్వాత ఎక్కువగా ఉన్న నీటిని తీసేయాలి. వీటిని మీరు గంజిలా తాగడం, లేదా సూప్‌లా చేసుకోవచ్చు. అన్నాన్ని పప్పులు, కూరగాయలతో ఎంజాయ్ చేయొచ్చు.

**ఇవి మరువొద్దు** : ఇలా అన్నం వండి తింటే బరువు పెరగరు. ఎలాంటి సమస్యలు రావు. అయితే, ఒక్కటి గుర్తుపెట్టుకోండి. తక్కువగా తిన్నప్పుడు మాత్రమే ఈ లాభాలు. ఎక్కువగా తింటే ఎలాంటి లాభాలు ఉండవు. ఆవు నెయ్యి కలపడం వల్ల పోషకాలు పెరుగుతాయి. కాబట్టి అస్సలు మరవకండి.

# పౌరాణిక పద్య నాటకం నిలవాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పౌరాణిక పద్య నాటకాన్ని ప్రేక్షక దేవుళ్లె ఆదరించి కాపాడాలని లీడర్ పత్రిక సంపాదకులు వివి రమణ మూర్తి పేర్కొన్నారు. మన సంస్కృతి పురోగతికి సంరక్షణకు దోహదపడే ఈ విధానం రేపటి తరానికి అందివ్వడం ద్వారా కాపాడుకోవాలన్నారు. సురభి నాటక కుటుంబీకుల కళా నైపుణ్యం అద్వితీయమని ఆయన కొనియాడారు.

శ్రీ భానోదయ నాట్య మండలి ( సురభి) హైదరాబాద్ సభ్యులు సురభి 140వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నం కళాభారతి ప్రాంగణంలో జై పాతాళ భైరవి నాటకం ప్రదర్శించింది. రంగశాయి నాటక సంఘం బాదంగీర్ సాయి కళా భారతి సహకారంతో రంగశాయి మీడియా ద్వారా ఏర్పాటు చేసిన సురభి కుటుంబీకుల ఈ నాటక ప్రదర్శన సభా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వివి రమణ మూర్తి మాట్లాడుతూ నాటక రంగం పరిరక్షణలో బాదంగీర్ సాయి ప్రయత్నం నిత్య ఆదర్శనీయం అన్నారు. పౌరాణిక పద్య నాటకం పూర్తిగా మన సంస్కృతి అన్నారు. పదిలంగా కాపాడుకుంటేనే రేపటి తరానికి అపురూప సంపదగా నిలుస్తుంది అన్నారు.

ఈ ప్రదర్శనలలో ఎన్ ఎన్ ఆర్ సమర్ధనిర్వహణ హర్షణీయం ప్రశంస నీయం అని రమణ మూర్తి కొనియాడారు.

ప్రియ అతిథిలుగా మల్లెల రాజేంద్రప్రసాద్, మరపట్ల భాస్కరరావు, పిసిహెచ్ నాయుడు, అక్కునాయుడు, విధివిలాసం ప్రభాకర రావు, క్యాలు జనార్ధన్, అజయ్ శర్మ, నాంచారయ్య, రవి బ్రహ్మ పాల్గొన్నారు, కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షుడు ఎం ఎస్ ఎన్ రాజు, కళా ఆసుపత్రి డాక్టర్ పివి రమణ మూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు.

డాక్టర్ పివి రమణమూర్తి మాట్లాడుతూ విశాఖ ప్రేక్షకులు అదృష్టవంతులు అన్నారు. బాదంగీర్ సాయి చొరవతో కళాభారతి యాజమాన్యం సౌజన్యంతో సురభి నాటక అద్వితీయ సంపద చూసే భాగ్యం విశాఖ వాసులకు కలుగుతుందని అన్నారు. ఎప్పటికీ వీరి ఋణం తీర్చుకో లేనిదని అన్నారు. సురభి కుటుంబీకుల అనుబంధంతో బాదంగీర్ సాయి ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేయగలిగానన్నారు. కళాభారతి యాజమాన్యం ప్రేక్షక దేవుళ్ళ ప్రోద్బలం ముందుకు నడిపిస్తుందన్నారు.

మాస్టర్ ఆఫ్ శర్మని గా నాగనబోయిన నాగేశ్వర రావు ( ఎన్ ఎన్ ఆర్ ) వ్యవహరించారు.

**జై పాతాళ భైరవి కథాంశం**

రాముడు, ఒక తోటమాలి కొడుకు. ఉజ్జయిని రాజ్య యువరాణి ఇందుమతిని ప్రేమిస్తాడు.

ఉజ్జయిని రాజు వారి ప్రేమను తిరస్కరించాడు, కానీ రాముడు చాలా డబ్బు సంపాదిస్తే, అతను

తన కుమార్తెను వివాహం చేసుకోవచ్చని ఒక ఎంపికను ఇస్తాడు. నేపాల మాంత్రిక అనే మాంత్రికుడికి దుష్ట శక్తులను సంపాదించడానికి దుష్టశక్తులకు బలి ఇవ్వడానికి మంచి స్వభావం గల, ధైర్యంగల యువకుడు అవసరం. మాంత్రికుడు తోట రాముడి గురించి తెలుసుకుని, తోట రాముడు యువరాణిని వివాహం చేసుకోవడానికి కావలసిన సంపద ఇస్తానని వాగ్దానం చేసి అతనిని తీసుకువస్తాడు. ప్రార్థనలకు ముందు తోట రాముడు మంత్రగాడి కుట్ర గురించి తెలుసుకుంటాడు. తోట రాముడు మంత్రగాడిని తెలివిగా చంపాడు. ఆ విధంగా తోట రాముడు దుష్ట దేవత పాతాల భైరవి నుండి మంత్ర శక్తులకు మూలమైన విగ్రహాన్ని పొందుతాడు. తోటరాముడు ఉజ్జయినికి తిరిగి వస్తాడు. విగ్రహం సహాయంతో అతను సంపాదించిన సంపదతో యువరాణి ఇందుమతిని వివాహం చేసుకోవాలని అనుకున్నాడు. ఇంతలో, మంత్రగాడి శిష్యుడు సంజీవని అనే మాంత్రిక మొక్క సహాయంతో మాంత్రికుడికి ప్రాణాలతో తిరిగి రావడానికి సహాయం చేస్తాడు. మాంత్రికుడు తన ఉపాయాలతో దుష్ట ఆత్మ యొక్క విగ్రహాన్ని పొంది, యువరాణితో పాటు తోట రాముడి సంపదను తీసుకువెళతాడు. తోట రాముడు, తన ధైర్యం నైతిక బలంతో మాంత్రికుడిని చంపి, యువరాణి ఇందుమతిని తిరిగి అందర్నీ సంతోషంగా తీసుకువస్తాడు. మంచితనం, నైతికతలే నిజమైన శక్తులని తోట రాముడు నేర్చుకుని ప్రపంచానికి తెలియజేశాడు.

**జై పాతాళ భైరవి పాత్రలు - పాత్రధారులు**

తోట రాముడు : మధుసూదన్ రావు, ఇందుమతి : సాయి సంతోషి, పాతాళ భైరవి : హరిణి, అంజి : నాగబాబు, నళిని : ప్రసూన, మాంత్రికుడు : మోహన్ కృష్ణ, శాంతమ్మ : పుష్పలత, డింగరి : ధర్మేంద్ర, రాజు : జయరాం రాణి : లతా మంగేష్కర్, మకరి : శ్రీదేవి, ఉపాసన శక్తి : ఉషారాణి, కథకులు : భానుజ, టెన్ని, హాసిని, గడగోయిలు - సన్నీ, బన్నీ, యోగేష్, పండు, బక బెక : వినోద్, పండు, చెలి కత్తెలు : టెన్ని, హాసిని, శ్రీదేవి, ఉషా, వీణ, సులోచన, జ్యోతి, కుమారి. శివజ్యోతి, వగలాయీ : రవళి, పురపౌరుల : డేవిడ్ రాజు, ఇమంది ఈశ్వర రావు, పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రానున్న మూడు నెలలు వర్షాకాలం కారణంగా డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని స్టేట్ మలేరియా డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ రామనాథం జిల్లా అధికారులను ఆదేశించారు. నగరంలో డెంగ్యూ ప్రభావిత ప్రాంతాలైన జబ్బరితోట, రంగిరీజు వీధి ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. డెంగ్యూ జ్వర బాధితుల ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈందర్భంగా డెంగ్యూ జ్వరాలను వ్యాప్తి చేసేఈడిస్ దోమల నియంత్రణకు చేపడుతున్న యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్ ,స్ప్రేయింగ్, అందజేస్తున్న చికిత్స, డెంగ్యూ మాసోత్సవాలలో భాగంగా చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం ఉత్తరాంధ్రా జిల్లాల మలేరియా అధికారు లతో సమావేశమై డెంగ్యూ జ్వరాలను అదుపు చెయ్యడానికి చేపట్టాల్సిన చర్యలు. కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా మలేరియా అధికారిణి తులసీ రాజ్, జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి, సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నాయక్. ఎంపీహెచ్ఈవో శేషుబాబు. ఇతర మలేరియా సిబ్బంది. జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి జయంతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం ముందుండి ఉద్యమాలు నిర్వహించారన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజనుల హక్కుల కోసం ఉద్యమించి, దేశంకోసం ప్రాణాన్ని త్యాగం చేశారన్నారు. కాని నేడు అల్లూరి స్ఫూర్తికి విరుద్ధంగా ప్రభుత్వాలు గిరిజనుల హక్కులు, చట్టాలను తుంగలోకి తొక్కుతున్నాయన్నారు. తమ హక్కుల కోసం రైతులు, గిరిజనులు పోరాడుతున్నారన్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో అల్లూరి పాత్ర కీలకమని, అసలు సిసలైన దేశభక్తి కలిగిన అల్లూరి. బ్రిటీష్ పోలీస్ వారి ఆయుధాలను స్వాధీనం చేసుకొని అదే బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎదురొడ్డిన సింహస్వప్నమని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యహరించిన వారు కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య ఉద్యోమ చరిత్రను చెరిపేందుకు ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. అల్లూరి సీతారామరాజు ఆశయ సాధన కోసం ప్రజా పోరాటాలను విస్తృతంగా నిర్వహించడమే ఆయనకి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.

ఈ జయంతి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్. శంకరావు, అల్లు రాజు, నాయకులు జి.నాయనబాబు, కె.ఈశ్వరరావు, డి.డి. వరలక్ష్మి, పి.మాణిక్యం, ఆర్.లక్ష్మి, పి.చలపతి, బి.నూకఅప్పారావు, సూర్య ప్రభ, ఎం.రమణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గంలో అల్లూరి జయంతి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద క్షత్రియ సమితి ,క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కె కె రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్న పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎన్ రాజు, డిఎస్‌వి వర్మ బుల్లి బాబు, కోడూరిపాటిశ్రీను, అంజి రాజు, మరియు క్షత్రియ సమితి పెద్దలు యువకులు పాల్గొన్నారు.




**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. WAT-TRD-05-22-23DT270624

పని పేరు మరియు ప్రదేశం: విజయనగరం (VZM), చీపురుపల్లి (CPP), శ్రీకాకుళం రోడ్ (CHE), నౌపడ జంక్షన్ (NWP) మరియు పర్లాకిమిడి (PLH) స్టేషన్లు వద్ద అమృత్ భారత్ పథకం క్రింద 12 మీ. వెడల్పు ఫుట్ ఓవర్ వంతెనలు (FOBలు) ఏర్పాటు కొరకు TRD మోడిఫికేషన్ పనులు.

టెండరు విలువ: ₹ 79,03,647.00, బయానా: ₹1,58,100.00.

(2) టెండరు ప్రకటన నెం. WAT-TRD-08-22-23DT270624

పని పేరు మరియు ప్రదేశం: విజయనగరం (VZM) & చీపురుపల్లి (CPP) స్టేషన్లు అమృత్ భారత్ పథకం క్రింద అప్ గ్రేడేషన్ కొరకు TRD మోడిఫికేషన్ పనులు.

టెండరు విలువ: ₹ 53,60,707.90, బయానా: ₹1,07,200.00.

(3) టెండరు ప్రకటన నెం. WAT-TRD-22-22-23DT280624

పని పేరు మరియు ప్రదేశం: హరిశ్చంద్రపురం (HCM) & బతువా (BTVA) స్టేషన్లు వద్ద ఫుట్ ఓవర్ వంతెనలు (FOBలు) ఏర్పాటు చేయుటతో పాటు గరివిడి (GVI) స్టేషన్ వద్ద ఫుట్ ఓవర్ వంతెన (FOB) విస్తరణ చేయుట.

టెండరు విలువ: ₹ 20,34,591.50, బయానా: ₹40,700.00.

పని పూర్తి చేయు కాలం: 10 (పది) నెలలు (వ.నెం. 1 కొరకు), 9 (తొమ్మిది) నెలలు (వ.నెం. 2 కొరకు) మరియు 6 (ఆరు) నెలలు (వ.నెం. 3 కొరకు).

టెండరు ముగింపు తేదీ & సమయం: 19.07.2024న 1500 గంటలు (వ.నెం. 1 & 2 కొరకు), 22.07.2024న 1500 గంటలు (వ.నెం.3 కొరకు).

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు/TRD, వాల్తేరు

PR-270/P/24-25


# అల్లూరి ఒక పోరాట స్ఫూర్తి

విజయనగరం: దేశంలో అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నప్పటికీ అల్లూరి సీతారామ రాజు పోరాట విధానమే ఒక ప్రత్యేకమని, అందుకే అల్లూరి అంత ప్రాముఖ్యత లభించిందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ పేర్కొన్నారు. అల్లూరి పేరు వింటేనే ఒక వీరత్వం, ఒక పోరాటం, ఒక స్ఫూర్తి స్ఫురణ కు వస్తుందని తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి చిత్ర పటానికి కలెక్టర్ అంబేద్కర్, డి.ఆర్.ఓ అనిత, పలువురు జిల్లా అధికారులు పూల మాలలతో అలంకరించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అతి పిన్న వయసులో తన జీవితాన్ని త్యాగం చేసిన దేశ భక్తుడు అల్లూరియని, అల్లూరి చరిత్ర, పోరాట విధానాలు, దేశ భక్తి యువత తెలుసుకోవాలని తెలిపారు. బ్రిటిష్ బానిస సంకెళ్ళ నుండి విముక్తిని పొందేందుకు పోరాటం చేసిన అల్లూరి చిర స్మరణీయుడని భవిష్యత్తు తరాల వారు ఎప్పటికి గుర్తు పెట్టుకోవాల్సిన వీరుడని కొనియాడారు. డి.ఆర్.ఓ అనిత మాట్లాడుతూ అల్లూరి కనిపించే శత్రువులతో పోరాటం చేశారని, ప్రస్తుతం కనిపించని శత్రువులు సమాజాన్ని చెడు మార్గంలోకి తీసుకువెళ్తున్నాయని, అలాంటి శక్తుల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. గిరిజనుల, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి చిత్తశుద్ధి తో పని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సి.పి.ఓ బాలాజీ, మెప్మా పీ.డి సుధాకర రావు, ఉద్యాన శాఖ సూపరింటెండెంట్ వెంకటేష్ తదితరులు అల్లూరి చరిత్ర, ఉద్య మం పై వివరించారు. సమావేశంలో డి.పి.ఓ శ్రీధర్ రాజా, డిప్యూటీ కలెక్టర్లు రాజేశ్వరి, ప్రమీల, మురళి, సుమబాల, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సందీప్ , పలు శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ జగన్నాథ స్వామి కళ్యాణ రథ యాత్ర ఉత్సవాలు 6 నుంచి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ జగన్నాథ స్వామి కళ్యాణ రథ యాత్ర ఉత్సవాలు ఈ నెల 6 వ తేదీ నుంచి జరుగుతాయి అని దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.రాజ గోపాల రెడ్డి తెలిపారు. టౌన్ కొత్త రోడ్డు వద్ద గల శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ నెల 7 న సాయంత్రం 4.15 గంటలకు తొలి రథ యాత్ర ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ చే ప్రారంభోత్సవం జరిగి, టౌన్ కొత్త రోడ్డు నుంచి మొదలవుతుంది అన్నారు. ఉత్స వాలకు రోజుకి 15 వెలు నుంచి 20 వేల వరకు భక్తులు వస్తారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సూచనలు మేరకు ఉత్సవాలు జరుగుతాయి. టర్నర్ చౌల్ట్రీ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు

ఉచిత, రూ.20, రూ .50, రూ.200, దర్శనాలు వుంటాయి. రోజూ సాయంత్రం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. భక్తులకు మంచి నీ రు,



బిస్కట్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈనెల 25 న మహా అన్న దానం నాలుగు వేల మంది కి జరుగుతుంది. ఉత్సవాలకు మొత్తం 2.5 లక్షల మంది వస్తారు. ఉత్సవాలకు బడ్జెట్ రూ.25 లక్షలు ఖర్చు అవుతుంది అన్నారు. ఈనెల 8 నుంచి దశావతారాలు వుంటాయి. ఈ నెల 8 న స్వామి వారు మత్స్య, 9 న కూర్మావతారం, 10న వరాహావ తారం, 11 న నృసింహవతారం, 13న వామనావతారం, 14న పరసురామావతారం, 15న రామావతారం, 16న కృష్ణావతారం, 17న శేష పాన్పు అవతారాలు వుంటాయి అన్నారు. మూడు దేవస్థానాలు సింహాచలం, కూర్మనాథ, రామతీర్థం నుంచి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. గత ఏడాది రూ.63 లక్షల ఆదాయం వచ్చింది. ప్రధాన అర్చకుడు పీ.జగన్నాథా చార్యులు మాట్లాడుతూ, ఇది అతి పురాతన దేవస్థానం. ఈనెల న స్వామి వారి కళ్యాణ ఉత్సవం జరుగుతుంది. దేశంలో పూరీ తరువాత అత్యంత వైభవంగా 1862 నుంచి సుమారుగా గత 200 ఏళ్లుగా ఇక్కడ ఉత్సవాలు ధ్వజ రోహన తో ఉత్స వాలు ప్రారంభం. అరుణ నేత్రోత్సవం

7 న మధ్యాహ్నం 3 వరకు రథం మీద నుంచి దర్శనాలు వుంటాయి. 8 నుంచి 17 వరకు దశావతారాల్లో భక్తులకు దర్శనం ఇస్తారు. 18 న తిరుగు రథ యాత్ర ఉత్సవాలు జరుగుతాయి అన్నారు. మీడియా సమావేశంలో అనంత స్వామి, రంగానాధాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు అల్లూరికి ప్రముఖుల ఘన నివాళి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు జీవీఎంసీ పరిధిలోని బీచ్ రోడ్ పార్క్ హోటల్ జంక్షన్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవ వీరుడు, మన్యం ధీరుడు, స్వాతంత్ర సమరయోధుడు, గిరిజన హక్కుల సాధనకు కృషి చేసిన అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయులని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కే.సతీష్, టిడిపి ఫోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పివి సురేష్, బిఫెన్ జైన్, విల్లూరి భాస్కర్, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి పి.నల్లన్నయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు.సి.డి) ఫణి రామ్, పర్యవేక్షక ఇంజనీర్లు పివివి సత్యనారాయణ రాజు, కృష్ణారావు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన 28 మందికి జరిమానా

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు సూచనల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 28 మంది పట్టుబడ్డారు.

వీరిని అనకాపల్లి, 13వ ఎం.ఎం కోర్టులో ప్రవేశపెట్టగా జడ్జ్ బి.వి. విజయలక్ష్మి వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10,000చొప్పున మొత్తం .2,80,000 రూపాయలు జరిమానా విధించారు.

అనకాపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ ద్విచక్ర వాహనదారుల పై 21 కేసు నమోదు చేసి, 9,335 రూపాయలజరిమానా విధించిన అనకాపల్లి ట్రాఫిక్




పోలీసులు.

రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు తెలిపారు. మద్యం తాగి వాహ నం నడపడం అత్యంత ప్రమాద కరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని కౌన్సిలింగ్ చేశారు.

మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000- జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు.రెండవ సారి నేరం చేస్తే రూ.15,000 లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా మరియు రహదారి నిబంధనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని ఇన్స్పెక్టర్ కోరారు

## ఎంపీ కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మన్యం విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు అని వక్తలు కొనియాడారు. గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ గారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.తొలుత అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ దాస్య శృంఖలాల నుంచి భారత దేశాన్ని కాపాడటానికి మన్యం లోపోరాటాలు చేసి,ఆ పోరాటంలో తన ప్రాణాలను సైతం త్యజించిన భరతమాత ముద్దు బిడ్డ అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ నాయుడు,గేదెల స్వరూప్,వుడా రమేష్,నర్సింగ్ యాధవ్,కపిరి తాతారావు,ఆడారు కోటేశ్వరావు, దిలీప్ రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు 127వ జయంతి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర్య సమర యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవాలు వాడ చీపురుపల్లి ఉపాధి హామీ కార్మికులతో సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ పూలమాలవేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం ముందుండి ఉద్యమాలు నిర్వహించారన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజనుల హక్కుల కోసం ఉద్యమించి, దేశంకోసం ప్రాణాన్ని త్యాగం చేశారన్నారు. కాని నేడు అల్లూరి స్ఫూర్తికి విరుద్ధంగా ప్రభుత్వాలు గిరిజనుల హక్కులు, చట్టాలను తుంగలోకి తొక్కుతున్నాయన్నారు. తమ హక్కుల కోసం రైతులు, గిరిజనులు, కార్మికులు పోరాడుతున్నారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో అల్లూరి పాత్ర కీలకమని, అసలు సిసలైన దేశభక్తి కలిగిన అల్లూరి. బ్రిటీష్ పోలీస్ వారి ఆయుధాలను స్వాధీనం చేసుకొని అదే బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎదురొడ్డిన సింహస్వప్నమని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యహరించిన వారు కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య ఉద్యోమ చరిత్రను చెరిపేందుకు ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. అల్లూరి సీతారామరాజు గారి ఆశయ సాధన కోసం ప్రజా పోరాటాలను విస్తృతంగా నిర్వహించడమే ఆయనకి మనమిచ్చే ఘనమైన నివార్లని గని శెట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికుల సంఘం సిఐటియు నాయకులుపార్వతి, కాసులమ్మ, వరలక్ష్మి, రత్నం, ధనలక్ష్మి, నూకాలమ్మ, అప్పల నరసింహ, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని, సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యవాదులను సీతారామరాజు ఢీకొని ప్రాణత్యాగం చేశారని అతని ఆశయ సాధన కోసం భావి తరాలు ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ జగదీష్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు కాండ్రేగుల సత్యనారాయణ బోడి వెంకట్రావు పిల్ల తారకేసు పాలిమేర నాయుడు మల్ల గణేష్ కోట్ని రాంబాబు సాలాపు నాయుడు కాండ్రేగుల ముకుంద బుద్ధ భువనేశ్వరరావు బుద్ధ లక్ష్మి అప్పారావు గుబ్బల అప్పారావు కొణతాల వాసు రాయవరపు చంద్రజ్ఞాన శివ కామదేను ప్రసాద్ ఆడారి వాసు కోట్ని ఉమా కాయల ప్రసన్న సాలాపు నాయుడు విల్లూరి రమణబాబు డొంక దుర్గ నాయుడు సూరిశెట్టి నూక శివ అప్పారావు కోట్ని అయ్యన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి కి ఘన నివాళి అర్పించిన గంట్ల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయ సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గిరిజనుల హక్కుల సాధనకై ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, ప్రతి ఏటా జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అల్లూరి సీతారామరాజు ఒక వర్గానికి, ఒక ప్రాంతాన్ని కాకుండా భారత దేశ స్వతంత్ర సంగ్రామ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు.దేశ సంపదని దోచుకుంటున్న బ్రిటిష్ సామ్రాజ వాదాన్ని గడగడలాడించి గిరిజన ప్రజల విముక్తి కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయుడు అల్లూరి అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యలు, స్థానిక ప్రాంత సమస్యలపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంత అందంగా ఉందన్నారు.

# సమరసత సేవ ఫౌండేషన్ మండల సమావేశం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో. మండల సమావేశం గురువారం పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం కేంద్రంగా నిర్వహించారు. మండలం కన్వీనర్ పెదపాటి కృష్ణవేణి, బొద్దపు నూకరత్నం ఈనెలలో జరగబోయే కార్యక్రమాలు 21 తేదీ వ్యాస పౌర్ణమి సందర్భంగా ప్రతీ నెలలో రెండో శనివారం దేవాలయం కేంద్రంగా సత్సంగము చేయాలి. గ్రామంలో ధార్మిక జట్టు సభ్యులు సహకారం తో సమావేశం జరగాలని తెలిపారు. మండలం కన్వీనర్ మళ్లీమడుగుల నాగ పేరు రాజు మాట్లాడుతూ దేవాలయం కేంద్రంగా ధార్మిక జట్టు ఏకాదశి పౌరుని కార్యక్రమాలు ధార్మిక జట్టు సహకారంతో జరగాలని ప్రతి ఒక్కరు రెండు మూడు దేవాలయాలు బాధ్యత తీసుకోవాలని ప్రతి నెలలో ఒకటి నుంచి ఐదో తేదీ వరకు మండల సమావేశాలు 10 నుంచి 25 వరకు ధార్మిక జట్టు సమావేశాలు , ఆత్మీయ బంధువుల కలయిక , పెళ్లిరోజు పుట్టినరోజులు దేవాలయ కేంద్రంగా జరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సభ్యులు మోటూరు హరిబాబు ,వానపల్లి అప్పలరాజు, మోటూరు వీరినాయుడు ఐబాబు గంగరాజు సన్యాసిరావు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి కి నివాళులు అర్పించిన పోలీసు అధికారులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, అధికారులు, సిబ్బంది చిత్రపటానికి పూలమాలలుతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ విజయ భాస్కర్ మాట్లాడితూ మన్యం వీరుడు అల్లూరి జయంతిని జరుపుకోవడం తెలుగు జాతికే కాకుండా దేశానికే గర్వకారణమని అన్నారు. అల్లూరి సీతారామరాజు భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన విప్లవ వీరుడని, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ వారికి కంటిమీద కునుకులేకుండా చేశాడన్నారు విప్లవాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను హింసిస్తుండడంతో, ప్రాణ త్యాగానికి సిద్ధపడి 1924, మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన లొంగిపోయి ఆంగ్లేయుల తూటాలకు తుదిశ్వాస విడిచారు అన్నారు. ఆయన పోరాటం మాత్రం శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలోఇనస్పెక్టర్ లు లక్ష్మణ మూర్తి, చంద్రశేఖర్, గణేష్, కుమారస్వామి, ఎస్సైలు ప్రసాద్, శ్రీనివాస్, రామారావు, రఘువర్మ, సావిత్రి, దివ్య మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారామరాజు అంటే వ్యక్తి కాదు సమూహ శక్తి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు అంటే వ్యక్తి కాదు సమూహ శక్తి అని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక అన్నారు. గురువారం అల్లూరు సీతారామరాజు 127వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక అల్లూరు సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 జూలై 4వ తేదిన విశాఖపట్నం జిల్లా పాండ్రంగి గ్రామంలో జన్మించారని అన్నారు. అల్లూరి సీతారామరాజు అంటే విప్లవ యోధుడని, సంగ్రామ భేరి, స్వాతంత్ర్య నినాదం, సమరగీతం, ఉద్యమ జ్వాల అని ఆమె పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని ఆమె అన్నారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు అన్నారు. మన్యం వీరుడు, తెలుగు జాతి యుగపురుషుడు అల్లూరి' అంటూ అల్లూరికి నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు యావత్ దేశానికి స్ఫూర్తిదాయకమని,మన్యం వీరుడు'గా పేరుగాంచిన అల్లూరి సీతారామ రాజు బ్రిటిష్ బలగాలపై దాడికి నాయకత్వం వహించి వారికి ముల్లులా మారారని అన్నారు. సీతారామరాజు ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి, వారిలో జాతీయతా భావాన్నీ, దేశభక్తినీ పురిగొల్పాయిని అన్నారు. సన్యాసి జీవితం గడిపిన రాజు, తన స్వీయ ముక్తి కంటే, అణగారిన ప్రజల సాంఘిక, ఆర్థిక విముక్తికి కృషి చేయడమే తన విద్యుక్త ధర్మమని భావించారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. కేశవనాయుడు, కలెక్టరేట్ పరిపాలన అధికారి వేణుగోపాలరావు, జిల్లా పంచాయితీ అధికారి బి. సత్యనారాయణ , రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డుగా తుప్పలు... ప్రయాణికులకు ఇబ్బందులు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర ఊటీ అరకులోయ ను సందర్శించడానికి అనేక ప్రదేశాల నుండి సందర్శకులు వస్తూ ఉంటారు అరకువేలీ మండలానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో గాలికొండ యు పాయింట్ సమీపములో వేసవి కాలంలో కురిసిన వర్షాలకు కొండలపై నుంచి తుప్పలు రహదారికి అడ్డంగా నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ తుప్పల వల్ల ఎన్నో ప్రమాదాలు కూడా జరుగుతూ ఉన్నాయి ఇన్ని నెలలు గడిచిన కనీసం సంబంధిత అధికారులు కూడా తొలగించకపోవడంతో ఇప్పటికే ఇంకా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపైన ఉన్న ఆ తుప్పలను తొలగించి ఎటువంటి అడ్డంకులు లేకుండా చేయవలసిందిగా వాహన చోదకులు కోరుకుంటున్నారు

## నేత్ర పర్వంగా నృసింహ స్వామి కళ్యాణం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మి నృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్ఠింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా అల్లూరి 127 వ జయంతి కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా రెవెన్యూ అధికారి వై.శ్రీనివాసరావు, స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, పరిపాలన అధికారి బి.రాజేశ్వరరావు, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీరామ్మూర్తి తదితరులు.

## గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గంజాయి అక్రమ రవాణా ఇతర డ్రగ్స్ నివారణకు 100 రోజుల ప్రత్యేక కార్యచరణ లో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయి కేసులను సమీక్షించి దర్యాప్తు అధికారులకు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సూచనలు చేశారు.ఆంధ్ర ఒడిషా బోర్డర్ మరియు ఏజెన్సీ ప్రాంతం నుండి రాష్ట్రంలోని వివిధ జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాలకు గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన కేసులను సమీక్షించి దర్యాప్తు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దర్యాప్తు అధికారులు గంజాయి కేసులను ప్రత్యేక శ్రద్ధ వహించి నేరాభియోగ పత్రాలను సంబంధిత కోర్టులో నమోదు చేయాలని, కేసులలో పురోగతిపై పి.పి గారితో అనుసంధానంతో సదరు కేసులలో శిక్షలు పడేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్. అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్ లు లక్ష్మణ్ మూర్తి, గణేష్, కుమారస్వామి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మీ అమ్మవారికి త్రికాల పంచామృతాభిషేకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేటి శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మ వారి త్రికాల పంచా మృతాభిషేకం సేవలో 32మంది ఉభయ దాతలు పాల్గొన్నారు. మరియు నేడు శ్రీ అమ్మవారికి ప్రీతి కరమైన లక్ష్మివారం అయిన0దున భక్తులు అధిక స0ఖ్యలో పాల్గొన్నారు.

పై ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసు కొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్, అకౌంట్ నెం.060810011006691, మరియు అన్నదానం విరాళములు కొరకు , అకౌంట్ నెం.060810011050085, IFSC కోడ్ UBIN 0806081లో చెల్లించవచ్చును. శాశ్వత పూజలు పంచామృతఅభిషేకం, క్షీరాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తరం, కొరకు మరియు ఇతర వివరములకు 0891 2566514, 8985515989 నెంబర్లలో సంప్రదించవచ్చును. Online ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు, పూజ జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు. ఈ క్రింద వాట్సాప్ నెంబర్లు: 8985515989 మరియు మెయిల్ ID endow-eokanaka@gov.in ద్వారా పంపవచ్చును.

# ఉక్కును ఆదుకోవాలని జివిఎల్ నరసింహారావును కోరిన బిజెపి నాయకులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉక్కును సెయిల్ లో విలీనం చేయాలని, స్వంత గనులను కేటాయించి వాజపేయ్ గారి హయాంలో మాదిరిగా ప్రభుత్వం నిధులు కేటాయించి పూర్తి స్థాయి సామర్థ్యం ఉత్పత్తి చేస్తే పూర్తి లాభాల బాటలో పయనిస్తుందని జి వి ఎల్ నరసింహారావు గారిని బిజెపి నాయకులు కోరారు. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అనే నినాదంతో 32 మంది ప్రాణ త్యాగాలతో, 26వేల ఎకరాలు భూమిని త్యాగం చేసిన నిర్వాసితుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ప్లాంట్ ను పరిరక్షించాలని అన్నారు. మొదటి నుంచి ప్లాంట్ పరిరక్షణ కొరకు మీరు చేసిన కృషికి కృతజ్ఞతలు అని, మీరే ఏదోవిధంగా ప్రభుత్వం పెద్దలను ఒప్పించే సామర్థ్యం ఉన్న నేత అని కార్మికులు, అధికారులు, నిర్వాసితులు విశ్వాసంతో ఉన్నారని అన్నారు. ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పని చేస్తే త్వరలోనే లాభాల బాట పడుతుందని, ప్రస్తుతం కార్మికుల జీతాలు కూడా సకాలంలో చెల్లించడం లేదని, దీనిపై కూడా తమరు దృష్టి పెట్టాలని అన్నారు. దీనిపై స్పందించిన ఆయన అన్ని వైపులనుండి నా శక్తి మేరకు ప్రయత్నం



చేస్తున్నానని త్వరలోనే మంచి శుభవార్త వింటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మరియు డెమోక్రటిక్ స్టీల్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ బొండా యల్లాజీరావు, గాజువాక కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం,సనపల రామకృష్ణ, వీసా వెంకటరమణ, ఆడారి వెంకటరమణ, ఏడిద భార్గవ్, గూటూరు శంకరరావు, నాగేశ్వరారావు లు పాల్గొన్నారు.

# ఫ్రాన్స్ లో 1,300 ఏళ్ల నాటి 'మాయా ఖడ్గం' అదృశ్యం!

ప్రపంచంలోకెల్లా అత్యంత పదునైనదిగా, నాశనం కానిదిగా అభివర్ణించే పురాతన ఫ్రెంచ్ ఖడ్గం అదృశ్యమైంది. రోకమడోర్ అనే పట్టణంలో 1,300 ఏళ్లుగా ఓ 100 అడుగుల ఎత్తయిన బండరాయిలోకి సగం దిగబడిన కత్తి చోరీకి గురైనట్లు స్థానికులు భావిస్తున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే 100 అడుగుల ఎత్తుకు ఎక్కి ఆ ఖడ్గాన్ని దొంగిలించడం ఎలా సాధ్యమో అంతుబట్టక తలలుపట్టుకుంటున్నారు. ఇప్పటివరకు ఈ పట్టణానికి అతిపెద్ద టూరిస్ట్ అట్రాక్షన్ గా ఈ ఖడ్గం, దాని చరిత్ర నిలిచాయి. ఇప్పుడు ఆ కత్తి అదృశ్యం కావడంతో స్థానికులు తమ విధిరాత ఎలా మారుతుందోనని కలవరపడుతున్నారు. వందల ఏళ్లుగా తమ పట్టణ చరిత్రతో ముడిపడి ఉన్న ఆ ఖడ్గం గురించి ప్రతి టూరిస్ట్ గైడ్ వివరించకుండా ఉండేవారు కాదని పట్టణ మేయర్ డొమినిక్ లెన్ ఫెంట్ చెప్పారు.

డురండల్ గా పిలిచే ఆ ఖడ్గానికి ఫ్రెంచ్ ఎక్స్ క్యాలిబర్ అని కూడా పేరుంది. స్థానిక స్థల పురాణం ప్రకారం ఆ ఖడ్గానికి అతీంద్రియ శక్తులు ఉన్నాయి. ఒక్క వేటుతో రాతిని కూడా అది రెండుగా చీల్చగలదు. 8వ శతాబ్దంలో ఆ ఖడ్గాన్ని ఓ దైవదూత నాటి రోమన్ చక్రవర్తి చార్ల్ మేగ్నెకి అందించింది. ఆ తర్వాత కొంతకాలానికి ఆయన ఆ ఖడ్గాన్ని



తన అత్యుత్తమ సైనికుడైన రోలాండ్ కు బహూకరించారు. అయితే యుద్ధంలో మరణించే ముందు రోలాండ్ ఆ ఖడ్గం శత్రువుల చేతికి చిక్కరాదని భావించి దాన్ని విరగ్గొట్టాలనుకున్నాడు. కానీ అది సాధ్యంకాకపోవడంతో అసహనానికి లోనై దాన్ని గాల్లోకి విసిరాడు. దీంతో ఆ కత్తి గాల్లో కొన్ని వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించి చివరకు రొకమడోర్ పట్టణంలోని రాతికొండలో దిగబడింది.

11వ శతాబ్దం నాటి ఫ్రెంచ్ సాహిత్యంలోనూ డురండల్ మాయాశక్తుల ప్రస్తావన ఉంది. ద సాంగ్ ఆఫ్ రోలాండ్ పేరిట ఉన్న ఓ పద్యం తాలూకు కాపీ ప్రస్తుతం ఆక్స్ ఫర్డ్ లోని బోడ్లియన్ లైబ్రరీలో ఉంది.

# రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి కార్యక్రమాలను ఈనెల ఎనిమిదో తేదీన ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాటు చేస్తున్నామని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. విశాఖ జిల్లాపార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో అమర్నాథ్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను విశాఖ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి డివిజన్లోనూ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి సేవా కార్యక్రమాలు చేపట్టాలని అమర్నాథ్ కోరారు.

ఇదిలా ఉండగా ఈ ఎన్నికల్లో పార్టీ ఓటమికి గల కారణాలను, జరిగిన పొరపాట్లను సమీక్షించుకుంటున్నామని, వచ్చే వారం నుంచి పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులను కలుసుకొని వారి మనోభావాలను తెలుసుకుంటారని అమర్నాథ్ వివరించారు. త్వరలోనే పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు కూడా నిర్వహించనున్నామని ఆయన తెలియజేశారు.

కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు అయిందని, మరో నాలుగు నెలల పాటు పాలనా విధానాన్ని పరిశీలించి ఆ తర్వాత ప్రభుత్వ పాలనా విధానంపై మాట్లాడతామని అమర్నాథ్ చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి



ప్రభుత్వాన్ని ప్రశ్నించే బాధ్యత తీసుకుంటుందని అమర్నాథ్ స్పష్టం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, తిరిగి వారి అభిమానాన్ని సంపాదిస్తామని ఆయన చెప్పారు.

వాలంటీర్ల వ్యవస్థ పై అమర్నాథ్ మాట్లాడుతూ వాలంటీర్లు ప్రజలకు ఎంతో మేలు చేశారని, వారికి అన్ని విధాల సహాయపడ్డారంటంలో ఏ మాత్రం సందేహం లేదు., ఇదే సమయంలో వాలంటీర్ల వ్యవస్థ పార్టీ క్యాడర్ను, పార్టీకి దూరం చేసిందన్న అభిప్రాయం కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని అమర్నాథ్ చెప్పారు.

పార్టీ కార్యకర్తల ఆలోచనలను, అభిప్రాయాలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటామని, వీటిని పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని అమర్నాథ్ తెలియజేశారు. పార్టీ శ్రేణుల మనోభావాలకు అనుగుణంగానే ముందుకు వెళతామని, 2019కి ముందు జగన్మోహన్ రెడ్డి చెప్పిన ప్రతి అంశాన్ని మళ్లీ అమలు చేసేలా అడుగులు ముందుకు వేస్తామని, ప్రజలు తమ నుంచి ఏం కోరుకుంటున్నారో తెలుసుకొని, దానికి అనుగుణంగా పార్టీ నాయకత్వాన్ని ముందుకు తీసుకువెళ్తామని అమర్నాథ్ వెల్లడించారు.

ఈ రోజు జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ తిప్పల నాగి రెడ్డి , నగర మేయర్ హరి వెంకట కుమారి, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, , మాజీ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, చింతలపూడి వెంకటరామయ్య, సమన్వయ కర్త కే.కే రాజు, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమురి సతీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రవి రెడ్డి, రంగోలి జగన్నాథం, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి పిలా ఉమా రాణి, నియోజకవర్గం పరిశీలకులు శ్రీనివాస్ రెడ్డి, పేడాడ రమణి కుమారి, ఫారుఖి,కార్పొరేటర్లు , అనుబంధవిభాగల రాష్ట్ర ఉపాధ్య క్షులు, అనుబంధ విభాగల జోనల్ ఇన్చార్జ్లు అనుబంధ విభాగల జిల్లా అధ్యక్షులు, మండల, క్లస్టర్ పార్టీ అధ్యక్షులు , మండల, క్లస్టర్ ,ఇన్చార్జులు , కో ఆప్షన్ సభ్యులు , మాజీ రాష్ట్ర , జిల్లా వివిధ డైరెక్టర్లు, రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగల సభ్యులు, అనుబంధ విభాగల జిల్లా కమిటీలు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాలు నిర్వహించిన బంద్ జయప్రదం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నీట్, నెట్ పరీక్ష పేపర్ల లీకేజీలను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బంద్ జయప్రదంగా జరిగింది . ఈ సందర్భంగా ఎస్. ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి మామిడి రమణ మాట్లాడుతూ, నీట్ పరీక్షలు నీట్ గా స్కామ్ చేసేసారని అన్నారు. అసమర్థ ఎన్ టి ఏ రద్దు చేయాలని అదే విధంగా , ఈ నేషనల్ టెస్ట్ ఏజెన్సీ వల్ల నీట్ పరీక్ష కాకుండా ఇతర పరీక్షలు కూడా లీకేజీకి ఎన్ టి ఏ ఉపయోగపడుతుందన్నారు . అలానే ఇవి కాకుండా 16 పరీక్షలకి ఎన్ టి ఏ లీకేజీలకు బాగా ఉపయోగం పడుతుందని అన్నారు , అదేవిధంగా ఇటీవల నెట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్రంలో నష్టపరిహారం ఇవ్వాలి అన్నారు . ఐఐటి ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు , నిర్బంధాలు యూనివర్సిటీలో స్వేచ్ఛ వ్యక్తీకరణ ప్రజాస్వామ్య అనీచివేత చర్యలు అ పాలని అన్నారు . అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలు నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని అన్నారు .




ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.బాబ్జి మాట్లాడుతూ స్కూల్ లను మూసివేయడం ఆపాలని అన్నారు , అదేవిధంగా గా కేద్రప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షను రాష్ట్ర ప్రభుత్వం కు అప్పగించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు హరీష్, సింహాద్రి, కుమార్, తరుణ్, రాజేష్, సందీప్, సతీష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సమత కళాశాలలో జాబ్ మేళా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మిరాకిల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో స్థానిక సమత కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిరాకిల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ హెచ్ .ఆర్ ఎగ్జిక్యూటివ్ కళ్యాణ్ డబ్బీరు గారు మాట్లాడుతూ ఈ జాబు మేళా వల్ల కంప్యూటర్ కోర్స్ మరియు మేనేజ్మెంట్ కోర్సులు చదువుకున్న నిరుద్యోగ యువకులకు ఉపాధి లభిస్తుందని తెలియజేశారు.ఈ అవకాశం ఇచ్చిన సమత కళాశాల డీన్ , కరస్పాండెంట్ డాక్టర్.ఎస్.విజయ రవీంద్ర గారికి అభినందనలు తెలియజేశారు. తదనంతరం కళాశాల డైరెక్టర్ మరియు ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా మా కళాశాలలో జరగడం వల్ల మా విద్యార్థులకు మరియు వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులకు, స్థానికులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని,




దీనివలన విద్యార్థులకు ఇంటర్వ్యూ అనుభవం కూడా వస్తుందని సూచించారు. ఈ జాబ్ మేళాలో మిరాకిల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్స్ ప్రియాంక చిట్టూరి, ప్రజ్ఞ మట్నూరు (యు.ఎస్), సమత కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ భరత్ కళ్యాణ్ వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు .

# మీరు హోటల్ పరిశ్రమలో ప్రవేశించాలని చూస్తున్నారా ?

**విజయవాడ, (పీఐబీ):** భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మరియు కేంద్ర మరియు రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖుల సమక్షంలో సంస్థ యొక్క కొత్త క్యాంపస్ని సెప్టెంబర్ 2018 న ప్రారంభించారు. (ఐ సి) అనేది మీకు తెలిసిన సాధారణ హెరిటల్ మేనేజ్మెంట్ కళాశాల కాదు- ఇది పూర్తిగా భిన్నమైన ప్రపంచం.ఇది కలినరీ ఆర్ట్స్ ప్రత్యేక శిక్షణ కోసం ప్రపంచ స్థాయి సౌకర్యాలతో అంతర్జాతీయ ఇన్స్టిట్యూట్ రూపాన్ని మరియు అనుభూతిని కలిగి ఉంది. ఇన్స్టిట్యూషన్ గురించి ఎక్కువగా ఏముందో చూద్దాం.ఈ ప్రత్యేకమైన క్యాంపస్ దాని నిర్మాణ సౌందర్యం మరియు విభిన్న సౌకర్యాల కారణంగా వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఆకర్షణీయంగా ఉంది.ఈ లగ్జరీ ఇన్స్టిట్యూట్ అంతర్జాతీయ తిరుపతి విమానాశ్రయానికి ఎదురుగా 15 ఎకరాల స్థలంలో విస్తరించి ఉంది.

ఇన్స్టిట్యూట్ లో విద్యార్థుల కోసం మొత్తం 300 వసతి, 20 అతిథి గృహాలు, 06 విఐపి మరియు సిబ్బంది క్వార్టర్లు ఉన్నాయి.గదులు అద్భుతమైన ఇంటీరియర్లను అత్యున్నత స్థాయి సౌకర్యాలతో కలిగి ఉంటాయి. ఇవి ఒక రకమైన లగ్జరీ లెర్నింగ్ అనుభవాన్ని ప్రభావితం చేస్తాయి. ఎనిమిది కిచెన్లు బేకరీ, వెజ్ నాన్-వెజ్ ఇండియన్ కిచెన్



ఇంటర్నేషనల్ కిచెన్ హల్వాయి బేసిక్ ట్రైనింగ్ కిచెన్, మరియు క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ విభజించబడ్డాయి.

**మేము అందిస్తున్న కోర్సులు:** మధ్యప్రదేశ్లోని ఇందిరా గాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్టియు) సహకారంతో బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ( బిబిఏ) 3 సంవత్సరాల డిగ్రీ, మరియు (యంఈఏ) రెండేళ్ళ కలినరీ ఆర్ట్స్, మరొక కోర్సు జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం- ఢిల్లీ క్రింద బి.ఎస్ హోటల్ మేనేజ్ మెంట్. బిబిఏ కోసం 120 మంది విద్యార్థులు, బి,ఎస్ కోసం 60 మంది విద్యార్థులు మరియు( యంబిఏ) కోసం 30 మంది విద్యార్థులు 2024 విద్యా సంవత్సరానికి మొత్తం సీట్లు అందుబాటులో ఉన్నాయి.(బిబిఏ) బి.ఎస్ లో ప్రవేశానికి, o2 పరీక్షలో కనీసం 50% మార్కులు మరియు యంబిఏలో ప్రవేశానికి ఏదైనా డిగ్రీ ఉండాలి.మరిన్ని వివరాల కోసం, ఆసక్తి గల అభ్యర్థులు సందర్శించవచ్చు టెలిఫోన్ నెం. 8108103478. ఇన్స్టిట్యూట్ విద్యార్థులు దేశీయ పరిశ్రమకు మాత్రమే కాకుండా భారతదేశం యొక్క సుసంపన్నమైన మరియు వైవిధ్యభరితమైన ఆహార వారసత్వానికి అంబాసిడర్గా అంతర్జాతీయంగా సేవలు అందిస్తారు మరియు ఈ సంస్థ సమాజ అభివృద్ధికి తోడ్పడుతుంది.

ఐసిఐ ప్రారంభం నుండి వృత్తిపరమైన విద్య అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పుతుంది మరియు మా విద్యార్థులలో చాలా మంది భారతదేశంలో మరియు విదేశాల్లో మంచి స్థానంలో ఉన్నారు. అని ఇన్స్టిట్యూట్ శిక్షణ మరియు ప్లేస్మెంట్ అధికారి చెల్లేశ్వరరావు చెప్పారు. ఆతిథ్యం పాకకళ నేడు హాస్పిటాలిటీ పరిశ్రమకు అత్యంత ప్రత్యేకమైన విద్యా రంగం. పాఠ్య ప్రణాళిక పాక శాస్త్ర రంగంలో ఉత్తమమైన వారితో రూపొందించబడింది ఈ రంగంలో తమ కెరీర్ను సంపాదించాలనే అనేక మంది విద్యార్థుల కలలను నెరవేరుస్తుంది అని ఇన్స్టిట్యూట్ శిక్షణ మరియు ప్లేస్మెంట్ అధికారి చెల్లేశ్వరరావు చెప్పారు.మరిన్ని వివరాల కోసం: కోర్సు /ప్రవేశ వివరాల కోసం టెలిఫోన్ నెం: 8108103478.

# ఏయూకి వైస్ ఛాన్సలర్ నియమించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వ కళాపరిషత్ లో వైస్ ఛాన్సర్ నియమించాలని అదే రకంగా యూనివర్సిటీ ప్రారంభమైన దృష్ట్యా త్వరితగతిన ఎయిడెడ్ ఫ్యాకల్టీని వెనక్కి పంపాలని గెస్ట్ ఫ్యాకల్టీలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అదే రకంగా నోటిఫికేషన్ లేకుండా యూనివర్సిటీలో దొడ్డి దారిన ప్రవేశించిన అడ్జసెంట్ ప్రొఫెసర్ మరియు ప్రాక్టీస్ ఇన్ ప్రొఫెసర్ తక్షణమే విధుల నుంచి తొలగించాలని అదే రకంగా ఏయు విసి రిజిస్టర్లపై న్యాయ విచారణ జరిపించాలని అదే రకంగా ఆంధ్ర యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ లో జరిగిన అనేక రకమైనటువంటి అవకతవకలపై న్యాయ విచారణ కూడా చేపట్టాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఆంధ్ర యూనివర్సిటీలో టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగస్తులకు జీతాలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డాక్టర్ ఎం సురేష్ ఈ సందర్భంగా కోరారు. అదే రకంగా యు జి సి నిబంధన ప్రకారం రీసెర్చ్ గైడ్స్ అనేవి యూనివర్సిటీలో ఉండే పర్మనెంట్ ఫ్యాకల్టీ మాత్రమే అయి ఉండాలి అదే రకంగా గవర్నమెంట్ కాలేజీలో పని చేసే లెక్చరర్స్ కి ఎటువంటి అప్ గ్రేడ్ డెసిగ్నేషన్ అనేది వర్తింపజాలదు అని కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఒక ప్రకటనలో తెలియజేసింది. అందు



మూలంగా ఆంధ్ర యూనివర్సిటీలో ఏ డేట్ ఫ్యాకల్టీకి అనేక రకాల డెసిగ్నేషన్లు ఇచ్చియున్నది కావున త్వరగా వాటిని తొలగించాలని ఈ సందర్భంగా కోరడం జరుగుతుంది. ఈరోజు ఆంధ్ర యూనివర్సిటీ తరగతులు ప్రారంభం కావడంతో యూనివర్సిటీలో తెలుగు డిపార్ట్మెంట మరియు ఆర్ట్స్ కళాశాల వద్ద ధర్నా నిర్వహించి ఏ డేట్ ఫ్యాకల్టీని వెనక పంపాలని అదే రకంగా ఆంధ్ర యూనివర్సిటీ కి వైస్ ఛాన్సర్ నియామకం చేపట్టాలని పరిపాలన సజావుగా సాగావిధంగా చూడాలని ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సభ్యులు కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేష్ మేనన్ డాక్టర్ అర్జునుడు డాక్టర్ శ్రీను డాక్టర్ దాస్ డాక్టర్ సూరి డాక్టర్ ప్రతాప్ డాక్టర్ శేషు తదితరులు పాల్గొన్నారు.

# పిన్నెల్లిని పరామర్శించడానికి జైలుకి వెళ్ళిన జగన్

**అమరావతి:** ఈవీఎం పగులగొట్టి జైలు కెళ్లిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించడానికి మాజీ సీఎం జగన్ రూ.25 లక్షలు ఖర్చు చేశారని హోంమంత్రి అనిత ఆరోపించారు. పిన్నెల్లిని కలిసేందుకు ఆయన హెలికాప్టర్లో నెల్లూరు జైలుకు వెళ్లారని చెప్పారు. జైలులో పిన్నెల్లిని కలిసేందుకు ఉన్న ములాఖత్లు అయిపోయాయని, మానవతా దృక్పథంతో జగన్కు అనుమతి ఇచ్చామని తెలిపారు. అనుమతి ఇచ్చే పరిస్థితి లేదని తెలిసి కూడా జగన్.. ఘర్షణ వాతావరణం సృష్టించడానికే ఈ ప్రయత్నం చేసినట్లు తెలుస్తోందన్నారు. జైలు నుంచి బయటకొచ్చాక ఆయన ఏదేదో మాట్లాడి వెళ్లిపోయారన్నారు. ములాఖత్లపై జైళ్ల శాఖ ఐజీ నుంచి కూడా నివేదిక తెప్పించుకుని పరిశీలిస్తానని హోంమంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం తనపై అట్రాసిటీ కేసులు పెట్టిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అక్రమంగా పెట్టిన కేసులపై విచారణ చేపడతామన్నారు. వాటిపై న్యాయపరంగా చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.